



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 268 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | మంగళవారం 3 జూన్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda



## నాలుగు కోట్ల మంది ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చారు

- అమెరికా డాలస్‌లో తెలంగాణ ఆవిర్భావ, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- మూడేళ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని జోస్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఒంటిరి పోరాటం చేశారని, ఎన్నో అవమానాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమెరికాలోని డాలస్ నగరంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు, బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను మహాత్ముడి స్ఫూర్తితో కేసీఆర్ నెరవేర్చారని కొనియాడారు. 2023 ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ, తెలంగాణ ప్రజల పట్ల తమ ప్రేమ ఏమాత్రం తగ్గలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. మూడేళ్లలో కేసీఆర్ మళ్లీ తెలంగాణ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఎంతో మంది ప్రాణత్యాగాలు, దశాబ్దాల పోరాటాల ఫలితంగా తెలంగాణ ఆవిర్భవించిందని గుర్తు చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణకు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అదే పట్టుదలతో, స్ఫూర్తితో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

వివరాలు 2లో..



## ప్రజల ఆకాంక్షల వైపే మా అడుగులు

### సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్న సీఎం రేవంత్
- పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను చక్కదిద్దుతున్నామన్న ముఖ్యమంత్రి
- మహిళలకు క్యూఆర్ కోడ్‌తో ఉచిత వైద్య పరీక్షల పథకం ప్రకటన
- కోటి మందిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యమన్న రేవంత్




వివరాలు 2లో..

**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తాము అధికార పగ్గాలు చేపట్టే సమయానికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ తీవ్ర గందరగోళంలో ఉందని, గత పదేళ్లలో నిర్లక్ష్యానికి గురైన అనేక కీలక వ్యవస్థలను ప్రస్తుతం చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యామని తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి



## జై తెలంగాణ అని రేవంత్ అనకపోవడం దారుణం



- జాగృతి కొత్త కార్యాలయాన్ని ప్రారంభించిన కవిత
- కేసీఆర్ కృషితోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్న కవిత
- అమరవీరులకు సీఎం నివాళి అర్పించే వరకు ఉద్యమిస్తామని ప్రకటన

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ దృఢ మైన నాయకత్వం, రాజకీయ దార్శనికత వల్లే తెలంగా ణ రాష్ట్రం సాకారమైందని ఆమె అన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో తెలంగాణ జాగృతి


వివరాలు 2లో..

## భారత్‌లో కార్ల తయారీపై టెస్లాకు ఆసక్తి లేదు

- ఎలాన్ మస్క్ 'టెస్లా' తయారీ ప్లాన్‌పై కేంద్ర మంత్రి కుమారస్వామి కీలక వ్యాఖ్యలు
- కేవలం షోరూమ్‌ల ఏర్పాటుకే సుముఖంగా ఉందన్న కేంద్రమంత్రి
- ఈవీ తయారీ ప్రోత్సాహక పథకం చర్చల్లో టెస్లా భాగస్వామ్యం అంతంతమాత్రమేనని వెల్లడి

**పెన్ పవర్ డెస్క్:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా, భారత్‌లో కార్ల ఉత్పత్తి చేపట్టేందుకు ప్రస్తుతానికి సుముఖంగా లేదని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి. కుమారస్వామి స్పష్టం చేశారు. అయితే, దేశీయంగా తమ అమ్మకాల

వివరాలు 2లో..




## పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

- ప్రాజెక్ట్ ప్రతిపాదనలను కేంద్ర ముందు ఉంచనున్న రాష్ట్ర ప్రభుత్వం
- కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శికి రాష్ట్ర అధికారుల ప్రజెంటేషన్
- తెలంగాణ అభ్యంతరాలకూ సమాధానం ఇచ్చే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:**పోలవరం–బనకచర్ల నీటి తరలింపు ప్రాజెక్టును పట్టాలెక్కించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన

వివరాలు 2లో..



## ఆ విషయం కవిత స్వయంగా చెప్పారు

- బీఆర్ఎస్, బీజేపీ కలిసి నడుస్తున్నాయన్న కవిత వ్యాఖ్యల ప్రస్తావన
- గతంలో తాము చెబితే ఇరు పార్టీల నేతలు కొట్టిపారేశారన్న మంత్రి
- కవిత ప్రకటనపై బీఆర్ఎస్, బీజేపీ స్పందించాలని మంత్రి డిమాండ్
- కాళేశ్వరం కమిషన్ కేసీఆర్‌కు ఇచ్చిన నోటీసులపై విమర్శలు తగవని వ్యాఖ్య
- 'జై తెలంగాణ' నినాదం ప్రజలందరి సొత్తు, ఏ పార్టీకి పేటెంట్ లేదన్న మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందన్న తమ వాదన నిజమని కేసీఆర్ కుమార్తె కవిత వ్యాఖ్యలతో రుజువైందని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఆ రెండు పార్టీలు కలిసి నడుస్తున్నాయని కవిత స్వయంగా చెప్పిన విషయాన్ని

వివరాలు 2లో..

### కరోనాపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు...

## 6 వారాల్లో రిపోర్ట్ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు..




**పెన్ పవర్ డెస్క్:**దేశవ్యాప్తంగా కరోనా కేసులు పెరుగుతున్న సంగతి తెలిసిందే.. సోమవారం నాటికి దేశవ్యాప్తంగా 3 వేల 961 యాక్టివ్ కేసులు ఉండగా.. 28 మరణాలు నమోదైనట్లు సమాచారం. ఢిల్లీలో 294 యాక్టివ్ కేసులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్టు కరోనా వ్యాప్తిపై కీలక వ్యాఖ్యలు చేసింది. కరోనా ఇంకా ముగియలేదని... 6 వారాల్లోగా కరోనా శాంపిల్

వివరాలు 2లో..

## కవిత ఓ లేడీ డాన్... ఆమె చేయని దందా లేదు

- బీజేపీ వదిలిన బాణం కవిత అన్న మధుయాష్కీ
- మోదీ, అమిత్ షా కనుసన్నల్లో కవిత నడుస్తోందని ఆరోపణ
- కేసీఆర్ కుటుంబం తెలంగాణను దోచుకుందని విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. బీఆర్ఎస్, బీజేపీ పొత్తు పెట్టుకుంటాయని ఆమె చేసిన ప్రకటనను ఇరు పార్టీల

వివరాలు 2లో..

## ఎవరితోనూ పొత్తు పెట్టుకోము

- అబద్ధాలు చెప్పడంలో రేవంత్ నెంబర్ వన్ అంటూ హరీశ్ విమర్శ
- ఎప్పుడు ఎన్నికలు పెట్టినా బీఆర్ఎస్ కు 100 సీట్లు వస్తాయని ధీమా
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటామన్న హరీశ్

**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పడంలో అగ్రగామిగా నిలిస్తే, అభివృద్ధిలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అగ్రస్థానంలో ఉన్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. మహిళలకు రూ.21 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు సీఎం చేసిన వ్యాఖ్యలను నిరూపిస్తే తాను తన పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. నేడు తెలంగాణ భవన్‌లో జరిగిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్న అనంతరం

వివరాలు 2లో..



## జూన్ 11న కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

- కాళేశ్వరం విచారణ: కేసీఆర్ హాజరు తేదీలో మార్పు.. ఎందుకంటే
- కాళేశ్వరం కమిషన్ ముందు కేసీఆర్ విచారణ అంశం
- జూన్ 5కు బదులుగా జూన్ 11న హాజరుకానున్న కేసీఆర్
- కేసీఆర్ విజ్ఞప్తి మేరకు తేదీని మార్చిన కమిషన్



**హైదరాబాద్ పెన్ పవర్:**కాళేశ్వరం కమిషన్ ముందుకు విచారణకు హాజరయ్యేందుకు సిద్ధమయ్యారు మాజీ సీఎం కేసీఆర్. జూన్ 5న హాజరు కావాలని కమిషన్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. అయితే విచారణకు హాజరు కావడానికి సమయం కావాలని కమిషన్‌ను కోరారు కేసీఆర్. జూన్ 11న హాజరవుతానని, అంత వరకు సమయం ఇవ్వాలని కోరారు. మరోవైపు కాళేశ్వరం కమిషన్ ముందుకు మాజీ మంత్రి హరీష్ రావు జూన్ 9న హాజరుకానున్నారు. ఆయన ఇరిగేషన్ మంత్రిగా ఉన్న సమయంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపణలు రావడంతో నోటీసులు జారీ చేసింది కమిషన్. అయితే ఈ నోటీసులపై వివరణ ఇవ్వనున్నారు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ లో ఛేంజ్.. ఇక ఛేజింగ్ మొదలుపెడతారా?

వైసీపీ అధినేత జగన్ లో చాలా మార్పు వచ్చినట్లు కనిపిస్తుంది. కార్యకర్తల ఇంటికి నేరుగా వెళ్లడం చూస్తుంటే ఆయనలో వచ్చిన మార్పునకు నిదర్శనమనే చెప్పాలి. గత కొంత కాలంగా వైసీపీ అధినేత జగన్ తాను కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని, ఈసారి అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని అన్నారు. గత ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలను పట్టించుకోలేదని జగన్ అంగీకరించారు. కేవలం వాలంటీర్ల మీద ఆధారపడటమే తాను చేసిన తప్పు అని కూడా అంతర్గత సమావేశాల్లో అంగీకరించారు. ఈసారి అధికారంలోకి రావడం ఖాయమని వచ్చిన తర్వాత కార్యకర్తల సంక్షేమమే తాను ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెప్పుకుంటూ వస్తున్నారు.

**ఐదేళ్ల పాటు మర్చిపోయన...**

ఐదేళ్ల పాటు క్యాడర్ సంగతి మర్చిపోయిన జగన్ ఇప్పుడు ఓటమి తర్వాత అసలు విషయం తెలిసి వచ్చింది. కార్యకర్తలు అలా తనంటే పడి ఉంటారులే అని భావించారు. తనపై ఉన్న క్రేజ్ చెక్కు చెదరదని నమ్మారు. కార్యకర్తల సంక్షేమాన్ని విస్మరించి ఎంత పెద్ద తప్పు చేశానన్నది జగన్ కు అర్థమయ్యే లోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ప్రాణాలకు తెగించి పార్టీ కోసం నిలబడి, జెండాను వదలిపెట్టకుండా నిలబడే కార్యకర్తలను విస్మరిస్తే ఏం జరుగుతుందో జగన్ కు రుచి చూసిన తర్వాత కానీ అస్సలు విషయం బోధపడలేదు. ఎమ్మెల్యేలకు కూడా ఫ్రీ హ్యాండ్ ఇవ్వకపోవడంతో వారు కూడా కార్యకర్తలకు అండగా నిలబడలేకపోవడంతో పార్టీకి మరింత డ్యామేజీ జరిగింది.

**ఈసారి అధికారంలోకి వస్తే...**

అందుకే జగన్ తరచూ ఈ మధ్య సమావేశాల్లో జగన్ 2.%ా% లో కార్యకర్తలకు పెద్దపీట వీస్తానని పదే పదే చెబుతున్నారు. ఈసారి అధికారంలోకి వచ్చినా కార్యకర్తల చేయి తాను వదిలిపెట్టబోనని హామీ ఇస్తున్నారు. అందుకే ఇప్పుడు కార్యకర్తల ఇంటి బాట పట్టారు. ఇప్పటి వరకూ జగన్ నేతల ఇళ్లకే పరిమితమయ్యారు. వారి వివాహాలు, విషాద సమయంలో పరామర్శలకు మాత్రమే వెళుతున్నారు. కానీ జగన్ లో మార్పు వచ్చిందని చెప్పడానికి నేరుగా కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారిని పరామర్శించాలని నిర్ణయించుకున్నారు. తద్వారా కార్యకర్తలలో మరింత విశ్వాసాన్ని పెంచి వచ్చే ఎన్నికలకు మాత్రమే కాకుండా ప్రతి పార్టీ కార్యక్రమం విజయవంతం అయ్యేలా వారు కృషి చేస్తారని నమ్ముతున్నారు.

# పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్ పట్టాలు ఎక్కించే దిశగా ఏపీ ప్రభుత్వం కీలక అడుగులు

- మొదటి పేజి తరువాయి

సమగ్ర ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచనుంది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో సమావేశం కానున్నారు. సుమారు రూ. 81 వేల కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్టు వివరాలను, దాని ద్వారా రైతులు మరియు ప్రజలకు చేకూరే ప్రయోజనాలను రాష్ట్ర అధికారులు వివరించనున్నారు.

గత నెలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన సందర్భంగా ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను ప్రధానమంత్రికి, కేంద్ర ఆర్థిక మంత్రికి స్వయంగా వివరించిన విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన కేంద్ర ఆర్థిక శాఖ, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు సహా ఇతర ఉన్నతాధికారులు నేడు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్ కి ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఈ ప్రజెంటేషన్‌లో ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు కేంద్రానికి అందించనున్నారు. ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణకు సంబంధించిన అంశాలు, ప్రజలకు కలిగే లాభనష్టాలపై స్పష్టమైన చిత్రాన్ని ఇవ్వనున్నారు. అంతేకాకుండా, భవిష్యత్తులో పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ఆర్థికంగా స్వీయ సమృద్ధి సాధించేలా ఉంటుందని, ఒక స్వయం సమృద్ధ ఆర్థిక ప్రాజెక్టుగా నిలుస్తుందని కూడా వివరించనున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుపై పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి వ్యక్తమయ్యే అవకాశం ఉన్న అభ్యంతరాలకు కూడా ఈ ప్రజెంటేషన్‌లో సమాధానాలు ఇచ్చేలా ఏపీ అధికారులు సన్నద్ధమైనట్లు సమాచారం. ఈ సమావేశం ద్వారా ప్రాజెక్టుకు కేంద్రం నుంచి సానుకూల స్పందన లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# కవిత ఓ లేడీ డాన్... ఆమె చేయని దందా లేదు

- మొదటి పేజి తరువాయి

నేతలు తీవ్రంగా ఖండిస్తున్న తరుణంలో, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. కవిత బీజేపీ వదిలిన బాణమని, ఆమె వెనుక పెద్ద వ్యూహమే ఉందని వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రానికి కవిత చేసిన సేవ ఏంటని మధుయాష్కీ సూటిగా ప్రశ్నించారు. తన అవినీతి సంపదను కాపాడుకోవడానికే కవిత 'తెలంగాణ జాగృతి' సంస్థను బలోపేతం చేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాల కనుసన్నల్లోనే కవిత పనిచేస్తున్నారని, బీఆర్ఎస్‌ను బలహీనపరిచి బీజేపీకి లబ్ధి చేకూర్చేందుకే ఈ ఎత్తుగడ అని ఆయన ఆరోపించారు. "తెలంగాణ రాకముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థే జాగృతి. తెలంగాణ వచ్చాక రైతులకు సాయం చేస్తామన్నారు. ఇప్పటివరకు బీసీ, ఎస్సీలకు నయాపైసా సాయం ఎందుకు చేయలేదు?" అని మధుయాష్కీ నిలదీశారు. బీసీల గురించి మాట్లాడుతున్న కవితకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే జాగృతి సంస్థను బీసీల చేతిలో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.మధుయాష్కీ గౌడ్ తన విమర్శల దాడిని మరింత తీవ్రతరం చేస్తూ, కవితను 'లేడీ మాఫియా డాన్' అంటూ అభివర్ణించారు. ఆమె చేయని దందా లేదని, పాలుపంచుకోని స్కాం లేదని ఆరోపించారు. బతుకమ్మ పేరు చెప్పి కవిత బతుకు నేర్చిందని ఎద్దేవా చేశారు. కేసుల నుంచి తప్పించుకోవాలంటే కవితకు బీజేపీ అండదండలు తప్పనిసరి అని, అందుకే ఈ విధమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఆయన అన్నారు. జీఎస్టీ, దొంగ నోట్ల కుంభకోణాల్లోనూ కవితకు భాగస్వామ్యం ఉందని ఆయన బాంబు పేల్చారు.కవిత నేతృత్వంలోని జాగృతి సంస్థపై సమగ్ర విచారణ జరపాలని మధుయాష్కీ గౌడ్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. జాగృతి ఒక అవినీతి సంస్థగా మారిందని ఆయన ఆరోపించారు. "రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు, స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో 800 కోట్ల రూపాయలు దోచుకున్నారు. జాగృతి కోసం ఫీనిక్స్ వంటి సంస్థల నుంచి కవిత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారు" అని ఆయన ఆక్షేపించారు. 'జై తెలంగాణ' అని పిడికిలి బిగించి, రాష్ట్రాన్ని దోచుకున్నది కేసీఆర్ కుటుంబమేనని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. ఏ వ్యాపారం చేసి కవిత కోట్లాది రూపాయలు సంపాదించారో చెప్పాలని ఆయన ప్రశ్నల వర్షం కురిపించారు.

# ప్రజల ఆకాంక్షల వైపే మా అడుగులు

- మొదటి పేజి తరువాయి

ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.

**మహిళా సాధికారతకు ప్రత్యేక చర్యలు**

తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మహిళలే మూలస్తంభాలని సీఎం అన్నారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. వారికి ఇప్పటికే రూ.21 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలను అందించాం. పాఠశాలల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగించాం. రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించి, వాటిని ఆర్టీసీకి అద్దెకు తీసుకుని మహిళా సంఘాలకు ఆదాయం కల్పిస్తున్నాం. త్వరలోనే క్యూఆర్ కోడ్ కార్డు ద్వారా మహిళలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయించే పథకాన్ని కూడా తీసుకురాబోతున్నాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

**రైతు సంక్షేమానికి అగ్ర తాంబూలం**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని ముఖ్యమంత్రి తెలిపారు. "మేం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోపే రూ. 2 లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేశాం. ఈ పథకం కింద రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.26 వేల కోట్లు జమ చేశాం. సన్నవడ్లు పండించిన రైతులకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందిస్తున్నాం. దీని ఫలితంగా రాష్ట్రంలో సన్న వడ్ల సాగు గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం రాష్ట్రంలో రూ.2.75 లక్షల టన్నుల సన్న ధాన్యం ఉత్పత్తి అవుతోంది. రైతుల భూములపై ఎలాంటి వివాదాలు లేకుండా చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం. అందుకోసమే 'భూభారతి' కార్యక్రమాన్ని తీసుకువస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**యువత, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి**

ఉద్యోగ నియామకాల విషయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉందని సీఎం అన్నారు. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తూ వారి విశ్వాసాన్ని చూరగొన్నామని చెప్పారు. సివిల్స్‌కు ఎంపికైన వారికి ప్రోత్సాహకంగా రూ.లక్ష అందిస్తున్నామని, విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. "ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. ఇందుకోసం రూ.200 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపట్టాం. గురుకుల విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో ఉండాలన్నది మా ప్రభుత్వ ఉద్దేశం" అని రేవంత్ రెడ్డి అన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్య, వైద్య రంగాలను ప్రక్షాళన చేసిందని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ చార్జీలను పెంచామని, ఉస్మానియా ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని హామీ ఇచ్చారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.10 లక్షలకు పెంచినట్టు తెలిపారు. "వందేళ్లలో జరగని కులగణనను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. ఈ విప్లవాత్మక నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోనూ కదలిక వచ్చింది. రాబోయే జనగణనలో కులగణన అంశాన్ని కూడా చేర్చుతామని కేంద్రం ప్రకటించింది" అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# నాలుగు కోట్ల మంది ఆకాంక్షను కేసీఆర్ నెరవేర్చారు

- మొదటి పేజి తరువాయి

ఖండాలు దాటిన తెలంగాణ బిడ్డల నైపుణ్యాన్ని చూసి తెలంగాణ గడ్డ గర్విస్తోందని, అమెరికాలోని తెలంగాణ వాసులను చూసి తెలంగాణ తల్లి పులకించిపోతోందని కేటీఆర్ అన్నారు. పుట్టిన గడ్డకు వేల మైళ్ల దూరంలో ఉన్నా తెలంగాణ సంస్కృతిని, బతుకమ్మను మర్చిపోకపోవడం అభినందనీయమన్నారు. 2014 జూన్ 2న అసాధ్యం సుసాధ్యమైన రోజని, దశాబ్దాల కలలు ఫలించిన రోజని ఆయన అభివర్ణించారు. తమ ప్రభుత్వ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, దేశానికే దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూనే సంక్షేమ పథకాలను అమలు చేశామని, కాళేశ్వరం వంటి ప్రాజెక్టులతో వ్యవసాయానికి పెద్దపీట వేశామని కేటీఆర్ వివరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్నారైలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూన్ 11న కాళేశ్వరం కమిషన్ ముందుకు కేసీఆర్

- మొదటి పేజి తరువాయి

మాజీ మంత్రి హరీష్ రావు. హరీష్ రావు 9న హాజరైన తర్వాత 11న హాజరుకావాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. హరీష్ ను ఎలాంటి ప్రశ్నలు అడగనున్నారో తెలుసుకుని అధ్యయనం చేసి వెళ్లాలని భావిస్తున్నారు. ఇప్పటికే కమిషన్ ముందు హాజరు కావలని నిర్ణయించుకున్న కేసీర్.. ప్రాజెక్టు ప్రారంభం నుంచి పూర్తైనంత వరకు అన్ని వివరాలపై అధ్యయనం చేస్తున్నారు.

ఈ క్రమంలో ఇప్పటికే ఎర్రవల్లి ఫామ్ హౌజ్ లో కేసీఆర్ ను కేటీఆర్, హరీష్ రావు ఇటీవలే వరుసగా కలిసి చర్చించారు. అప్పటి ఇరిగేషన్ మంత్రి హరీష్ రావుతో సుదీర్ఘ మంతనాలు జరిపారు కేసీఆర్. ప్రాజెక్టు వివరాలు, కమిషన్ అడిగే ప్రశ్నలు మొదలైన కీలక అంశాలపై ఈ మధ్యే చర్చించారు.

హరీష్ రావు కమిషన్ ముందు హాజరయ్యాక మరోసారి కేసీఆర్ ఆయనను కలవనున్నారు. కమిషన్ అడిగిన ప్రశ్నలు, విచారణ జరుగుతున్న విధానాన్ని ఇద్దరు చర్చించనున్నారు. ఆ తర్వాత 11వ తేదీని కమిషన్ ముందుకు వెళ్లాని భావిస్తున్నారు మాజీ సీఎం కేసీఆర్.

# జై తెలంగాణ అని రేవంత్ అనకపోవడం దారుణం

- మొదటి పేజి తరువాయి

నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆమె జాతీయ పతాకంతో పాటు, జాగృతి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది తల్లులు తమ బిడ్డలను కోల్పోయారని, వారందరికీ ఉద్యమాభివందనాలు తెలియజేశారు. పోరాటాలు, త్యాగాలతో కూడిన ఈ చారిత్రక ఘట్టంలో పాలుపంచుకున్న జాగృతి కార్యకర్తలందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ జాగృతి నూతన కార్యాలయంలో తొలిసారిగా జెండాలు ఎగురవేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

అయితే, ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి కనీసం 'జై తెలంగాణ' అని కూడా పలకలేని దుస్థితిలో ఉండటం అత్యంత దారుణమని, ఇది తెలంగాణ ప్రజల దురదృష్టమని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ఇది అమరవీరులకు జరుగుతున్న అన్యాయంగానే భావిస్తున్నామని ఆమె అన్నారు.అమరవీరులకు ముఖ్యమంత్రి నివాళులు అర్పించేంత వరకు తెలంగాణ జాగృతి తరపున ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పోరాటం చేస్తామని కవిత స్పష్టం చేశారు. "తెలంగాణ రాష్ట్రం మీద, రాష్ట్ర వనరుల మీద జరుగుతున్న కుట్రలను ఎప్పటికప్పుడు ఎండగడతాం," అని ఆమె హెచ్చరించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటంలో జాగృతి ఎప్పుడూ ముందుంటుందని కవిత పేర్కొన్నారు.

# ఆ విషయం కవిత స్వయంగా చెప్పారు

- మొదటి పేజి తరువాయి

ఆయన గుర్తు చేశారు. గతంలో ఇదే అంశాన్ని తాము ప్రస్తావిస్తే బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పెద్దఎత్తున హడావుడి చేశారని, ఇప్పుడు కవిత చేసిన వ్యాఖ్యలపై ఆ రెండు పార్టీల నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక అంశాలపై స్పందించారు. "బీఆర్ఎస్, బీజేపీ కలిసి ముందుకు సాగుతున్నాయని కవిత స్పష్టంగా చెప్పారు. ఆ రెండు పార్టీల మధ్య ఉన్న బంధాన్ని కేసీఆర్ కుమార్తె స్వయంగా బయటపెట్టారు. దీనిపై ఆ రెండు పార్టీల నేతలు ఏం సమాధానం చెబుతారు?" అని శ్రీధర్‌బాబు ప్రశ్నించారు. అలాగే, కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై ఏర్పాటు చేసిన దర్యాప్తు కమిషన్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నోటీసులు జారీ చేసిందని తెలిపారు. ఇది ఒక స్వతంత్ర దర్యాప్తు కమిషన్ అని, అటువంటి కమిషన్‌ను రాజకీయ కోణంలో విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కమిషన్ తన పని తాను

చేసుకుపోతుందని, దానిపై అనవసర ఆరోపణలు చేయడం సరికాదని హితవు పలికారు. 'జై తెలంగాణ' నినాదం గురించి మాట్లాడుతూ, ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి నినాదమని శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. ఈ నినాదంపై ఎవరూ పేటెంట్ హక్కులు తీసుకోలేదని, ఇది కేవలం ఒక పార్టీకి మాత్రమే పరిమితమైన నినాదం కాదని ఆయన తేల్చిచెప్పారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షల నుంచి పుట్టిన నినాదమని, దాన్ని సంకుచిత రాజకీయాలకు వాడుకోవద్దని సూచించారు.

# కరోనాపై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు... 6 వారాల్లో రిపోర్ట్ ఇవ్వాలంటూ కేంద్రానికి ఆదేశాలు..

- మొదటి పేజి తరువాయి

కలెక్షన్, ట్రాన్స్పోర్టేషన్, పరీక్ష విధానంపై నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది కోర్టు. మహమ్మారి ఇంకా ముగియలేదని పేర్కొంది కోర్టు. దేశవ్యాప్తంగా కోవిడ్-19 కేసుల విజృంభిస్తున్న నేపథ్యంలో కోర్టు ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

మే 30, 2023న జరిగిన కీలక సమావేశం ఫలితాలకు సంబంధించి ఎటువంటి అప్ డేట్ అందలేదని గుర్తించిన కోర్టు మే 28న ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. ఆ సమావేశంలో, కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రుల నుండి పాథాలజీ, బయోకెమిస్ట్రీ, హెమటాలజీ, మైక్రోబయాలజీ నిపుణులతో కూడిన నాలుగు నిపుణుల ఉపకమిటీలను ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. శాంపిల్ సేకరణ కోసం ప్రామాణిక ఆపరేటింగ్ విధానాలను నిర్వచించడానికి, సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి, కోవిడ్-19 శాంపిల్స్ ట్రాన్స్పోర్టేషన్, స్టోరేజ్ కోసం ఒక విధానాన్ని రూపొందించడం ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం.

కరోనా వేగంగా

వ్యాప్తి చెందుతున్నట్లు రిపోర్ట్స్ వస్తున్నాయని.. ప్రోటోకాల్ పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొంది ఢిల్లీ కోర్టు. సంబంధిత అధికారులకు ఈ ఉత్తర్వు గురించి తెలియజేయాలని మరియు ఆరు వారాల్లోగా వివరణాత్మక నివేదికను దాఖలు చేయాలని కేంద్ర ప్రభుత్వ స్టాండింగ్ కౌన్సెల్ మోనికా అరోరాను కోర్టు ఆదేశించింది. జూలై 18, 2025న ఈ అంశంపై తదుపరి విచారణ జరగనుంది.

## భారత్‌లో కార్ల తయారీపై టెస్లాకు ఆసక్తి లేదు

- మొదటి పేజి తరువాయి

కోసం షోరూమ్‌లను ఏర్పాటు చేయడానికి మాత్రం కంపెనీ ఆసక్తి కనబరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. భారత్‌లో ఎలక్ట్రిక్ కార్ల (ఈవీ) తయారీని ప్రోత్సహించేందుకు కేంద్రం తీసుకొచ్చిన నూతన పథకం మార్గదర్శకాలపై నిర్వహించిన మీడియా సమావేశంలో కుమారస్వామి ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.మంత్రి కుమారస్వామి మాట్లాడుతూ, "టెస్లా కేవలం షోరూమ్‌లు నెలకొల్పడంపైనే దృష్టి సారించింది. భారత్‌లో కార్ల తయారీకి ఆ సంస్థ ఇష్టపడటం లేదు. ఈ దిశగా వారి నుంచి ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదనగానీ, ఆసక్తిగానీ వ్యక్తమవలేదు" అని తెలిపారు. అంతేకాకుండా, భారత ప్రభుత్వం విద్యుత్తు కార్ల తయారీ ప్రోత్సాహక పథకంపై నిర్వహించిన చర్చల్లో కూడా టెస్లా ప్రతినిధుల భాగస్వామ్యం పరిమితంగానే ఉందని ఆయన గుర్తుచేశారు. "ఈ పథకానికి సంబంధించిన భాగస్వాములతో జరిగిన సమావేశాల్లో టెస్లా ప్రతినిధులు కేవలం తొలి విడత చర్చలకు మాత్రమే హాజరయ్యారు. ఆ తర్వాత జరిగిన రెండు, మూడో విడత చర్చల్లో వారు పాల్గొనలేదు" అని కుమారస్వామి పేర్కొన్నారు. కాగా, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ గత ఏడాది ఏప్రిల్ నెలలో భారత్‌లో పర్యటించాల్సి ఉండగా, కంపెనీ కార్యకలాపాల కారణంగా ఆ పర్యటన రద్దయిన విషయం తెలిసిందే.

ఇదిలా ఉండగా, టెస్లా భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేసే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతంలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ట్రంప్, ఎలాన్ మస్క్‌తో కలిసి పాల్గొన్నారు. ఆ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ, "ప్రపంచంలోని ప్రతి దేశం అమెరికాను వాడుకోవాలని చూస్తోంది. సుంకాల ద్వారా లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారు. దీనివల్ల ఎలాన్ మస్క్ తన కార్లను విక్రయించడం కష్టతరంగా మారుతోంది. ఉదాహరణకు భారత్ తీసుకోండి! ఇప్పుడు మస్క్ భారత్‌లో ఫ్యాక్టరీ పెట్టడానికి సిద్ధమవుతున్నారు. అది ఆయనకు మంచిదే కావచ్చు, కానీ అమెరికా పరంగా చూస్తే ఇది చాలా అన్యాయమైన నిర్ణయం" అని వ్యాఖ్యానించారు. గతంలో భారత ప్రధాని నరేంద్ర మోదీతో జరిగిన భేటీని కూడా ట్రంప్ ఆ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. విద్యుత్తు కార్లపై భారత్‌లో అధిక సుంకాలు ఉన్న విషయాన్ని మోదీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సుంకాల సమస్యను పరిష్కరించుకోవడంతో పాటు, వీలైనంత త్వరగా ఇరు దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరేలా కలిసి పనిచేయాలని ఆ భేటీలో నిర్ణయించినట్లు ట్రంప్ వెల్లడించారు.ట్రంప్ ఇదే విధమైన వైఖరిని ఐఫోన్‌ల తయారీ సంస్థ యాపిల్ విషయంలోనూ ప్రదర్శించారు. యాపిల్ భారత్‌లో తమ కార్యకలాపాలను విస్తరించడాన్ని ఆయన ఇష్టపడలేదు. ఒకవేళ భారత్‌లో తయారైన ఫోన్‌లను అమెరికాలో విక్రయించాలంటే, వాటిపై 25 శాతం అదనపు సుంకం చెల్లించాల్సిందేనని యాపిల్ సంస్థకు ట్రంప్ గతంలో స్పష్టం చేశారు.

## కూకట్ పల్లి డ్రగ్స్ కేసులో ఆంధ్రా కానిస్టేబుల్ : పోలీసుల దాడితో పరారీ

- మొదటి పేజి తరువాయి

ఏపీలోని అద్దంకికి చెందినవారని తెలుస్తోంది. ఈ కేసులో తిరుపతికి చెందిన మరో కానిస్టేబుల్ పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్న ఆరుగురు డ్రగ్ పెడ్లర్స్ నుంచి 800 గ్రాముల ఎపిడ్రిన్, హెరాయిన్., స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు పోలీసులు. పరారీలో ఉన్న కానిస్టేబుల్ కోసం గాలిస్తున్నారు పోలీసులు. హైదరాబాద్ లో డ్రగ్స్ దందా యథేచ్ఛగా సాగుతోంది.

పోలీసులు ఎక్కడిక్కడ తనిఖీలు నిర్వహిస్తూ కట్టడి చేస్తున్నప్పటికీ తరచూ స్మగ్లర్ల ఆగడాలకు అంతు లేకుండా పోతోంది.. శనివారం ( మే 30 ) సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టుబడింది. ఒకటిన్నర కిలోల హెరాయిన్‌ను ఎస్వోటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం.. నగర శివారు షాద్‌నగర్‌లోని ఓ దాబాలో స్మగ్లర్ల ముఠా డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే రంగంలోకి దిగిన ఎస్వోటీ పోలీసులు సదరు దాబాపై మెరుపు దాడి చేశారు. ఈ క్రమంలో హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన డ్రగ్స్ విలువ రూ.3 కోట్లకు పైనే ఉంటుందని పోలీసులు వెల్లడించారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. యువత జీవితాన్ని చిత్తు చేస్తోన్న మత్తు పదార్థాలు, డ్రగ్స్?ను ఉపేక్షించొద్దన్న ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్?గా మార్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మత్తు పదార్థాలపై పోలీసులు సీరియస్ యాక్షన్ తీసుకుంటున్నారు. ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహిస్తూ డ్రగ్ స్మగ్లర్ల ఆట కట్టిస్తున్నారు.

## ఎవరితోనూ పొత్తు పెట్టుకోము

- మొదటి పేజి తరువాయి

హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు పలు ఆరోపణలు చేశారు. "రేవంత్ రెడ్డి ఒక్క ప్రాజెక్టు అయినా కట్టారా? ఒక్క చెరువు అయినా తవ్వారా? రైతుబంధు, రైతుబీమా పథకాలను ఎగ్గొట్టారు. రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో చేయకుండా కొంతే చేశారు" అని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అవుతుందంటూ వస్తున్న వార్తలను హరీశ్ రావు ఖండించారు. "కొందరు పనిగట్టుకుని బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలుస్తుందని ప్రచారం చేస్తున్నారు. మా పార్టీ ఎవరితోనూ పొత్తు పెట్టుకోదు. ఒంటరిగానే పోటీ చేసి అధికారంలోకి వస్తుంది. ఈ విషయంపై కేసీఆర్ గారు ఇప్పటికే కుండబద్దలు కొట్టి చెప్పారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీకి 100 సీట్లు రావడం ఖాయం" అని ధీమా వ్యక్తం చేశారు.

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు విషయంలో బీజేపీ నేతలు ఎందుకు మౌనంగా ఉన్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. "అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్లి అయినా సరే గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకుంటాం. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ చర్యనైనా సహించబోం" అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వంలో కొందరు అధికారులు అతిగా ప్రవర్తిస్తున్నారని, వారి పేర్లను రెడ్‌బుక్‌లో రాసుకుంటున్నామని, సమయం వచ్చినప్పుడు వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ఇటీవల రాష్ట్రంలో జరిగిన అందాల పోటీల నిర్వహణ సరిగా లేదని, దీనివల్ల రాష్ట్ర పరువు పోయిందని హరీశ్ రావు ఆరోపించారు. "అందాల పోటీలు నిర్వహించడం కూడా చేతకాక రాష్ట్ర ప్రతిష్ఠను మసకబార్చారు. మిస్ ఇంగ్లండ్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి, సీసీ ఫుటేజీని బయటపెట్టాలి" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పతాక ఆవిష్కరణ

**భద్రాద్రి పెన్ పవర్:** రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ప్రగతి మైదానంలో అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి , కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తదితరులు హజరయ్యారు.

## మిర్యాలగూడలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

**నల్గొండ: పెన్ పవర్:** మిర్యాలగూడలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో పట్టణంలో బతుకమ్మలు, బోనాలు,త్రివర్ణ పతాకాలతో భారీ ర్యాలీలు నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ప్రారంభించారు. తరువాత కళాభారతిలో తెలంగాణ ఖ్యాతిని వివరిస్తూ పలు సాంస్కృతి కార్యక్రమాలు జరిగాయి...

## అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే కోమటిరెడ్డి

**మునుగోడు: పెన్ పవర్:** 11వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు లోని ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జాతీయ జెండా ఎగరేసారు. తరువాత గౌరవ వందనం స్వీకరించారు.

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మునుగోడు నియోజకవర్గ ప్రజలకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. మనకోసం మనం బ్రతకడం స్వార్థం, రాష్ట్రం కోసం దేశం కోసం సమాజం కోసం బ్రతకాలి. నా రాష్ట్రం నా దేశం అనే అభిప్రాయం ప్రతి మనిషిలో ఉండడం అవసరం. అధికారంలో ఉండొచ్చు ఉండకపోవచ్చు కానీ మన రక్తంలో మన దేశం మన రాష్ట్రం అనే భావన ఉండాలి. మనమంతా ఒకటే మనమందరం ఐక్యమత్యం గా ఉన్నాం అని భవిష్యత్తు తరాలకు చాటి చెప్పడానికి జెండా పండుగలు చేయాలి. నేనొక్కడినే అనుకుంటే అభివృద్ధి జరగదు నాతోపాటు మీరందరూ కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. అందరం కలిసి పని చేసి అభివృద్ధికి సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని సంకేతాన్ని ప్రజలకు పంపించాలని అన్నారు. నాయకుడు అనే వాడు గ్రామస్థాయిలో గాని రాష్ట్రస్థాయిలో గాని మానవత్వంతో ఆలోచించాలి. అప్పుడే ప్రజల మనసుల్లో ఉంటాడు. స్వార్థంతో ఆలోచించే వారు నాయకులు కాలేరు ఈ క్యాంపు కార్యాలయ వేదిక ప్రజా సమస్యల పరిష్కార వేదికగా ఉండాలనే సొంత ఖర్చుతో ఆధునికరించాము.. ఈ క్యాంపు కార్యాలయం నాది కాదు మీది. నియోజకవర్గ ప్రజలదని అన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత...

**జమ్మికుంట: పెన్ పవర్:** ఆదివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ధర్మారంలో బొంగోని వీరన్న & మారపల్లి బిక్షపతి, ఆధ్వర్యంలో ఒకటో వార్డు రెండో వార్డు లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను నిరుపేద కుటుంబం లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జ్ వోడతల ప్రణవ్ బాబు, చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. లబ్ధిదారులకు స్వయంగా ఇంటికి వెళ్లి ఇందిరమ్మ మంజూరు పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఓడితల ప్రణవ్ బాబు, మాట్లాడుతూ మంజూరైన లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించి మీరందరూ త్వరగా ఇల్లు కట్టుకోవాలని లబ్ధిదారులను కోరారు..పదేళ్లు టిఆర్ఎస్ ప్రభుత్వం మాటలే చెప్పింది గాని చేతుల్లో ఏ పని చేయలేదు. ఒకసారి కాంగ్రెస్ పార్టీ మాట చెప్తే ఆ మాట నిలబెట్టుకుంటుంది ఇవాళ ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నిరుపేద కుటుంబాలకు సన్నబియ్యం, ఫ్రీ బస్సు, ఇలాంటి అనేకమైన కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందని మీరంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేశిని కోటి, పొన్నగంటి మల్లయ్య. ఎర్రం సతీష్ రెడ్డి, సుంకరి రమేష్, సాయిని రవి, గూడెపు సారంగపాణి, మొలుగురి సదయ్య, రేణుక, తాజా మాజీ కౌన్సిలర్లు మేడిపల్లి రవీందర్, ఎలగందుల స్వరూప- శ్రీహరి, పిట్టల శ్వేతా- రమేష్, దేశిని రాధా- సదానందం, దిడ్డి.రామ్మోహన్, కుతాడి రాజయ్య, బిట్ల కళావతి- మోహన్, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్, సూర్య, స్థానిక నాయకులు పాత సత్యం, ముద్దమల్ల రవి, ఎండి సలీం, పోతుల శ్రీనివాస్, లింగారావు, సదానందం, అజయ్, అనిల్, రవి, విష్ణు యూత్ కాంగ్రెస్ నాయకులు పర్లపెల్లి నాగరాజు, సజ్జాద్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

## అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన.. ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట జూన్ 2: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో అమరవీరుల స్థూపం వద్ద ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి తో పాటు అది కారులు కాంగ్రెస్ నాయకులు అమరవీరులకు నివాళులు అర్పించి,అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజలు,సబ్బండ వర్గాల ప్రజలు ఉద్యమం చేయడం ద్వారా యూపీఏ ప్రభుత్వం సోనియా గాంధీ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ప్రాంత ప్రజలకు ఒరిగిందేమీ లేదని, నేడు మళ్ళీ ఇందిరమ్మ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇల్లు లేని ప్రతీ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తున్నామన్నారు.నర్సంపేట నియోజకవర్గంలో 3500 ఇండ్లను మంజూరు చేశామని, 175 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో ఇళ్లకు ఖర్చు చేస్తున్నామని,మున్సిపాలిటీ పరిధిలో 500 ఇండ్లు 25 కోట్ల పైచిలుకు రూపాయలు ఖర్చుపెట్టి పేదవారికి ఇండ్లు కట్టించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రొసీడింగ్ పత్రాలను అందచేస్తామన్నారు.అంతేకాకుండా రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులైన యువతీ యువకులతో పాటు రైతులకు సైతం లబ్ధి చేకూరే విధంగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పథకాన్ని అమలు చేస్తున్నామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,మహిళలు,ఎన్ ఎస్ యు ఐ సీ కిసాన్ సెల్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కమిటీల్లో మహిళలు ఎక్కడ



**హైదరాబాద్, జూన్ 2, పెన్ పవర్:** కాంగ్రెస్ అధిష్ఠానం ఇటీవలే ప్రకటించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి సంబంధించిన ఐదు కమిటీలపై పలువురు సీనియర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇక మహిళలకు పార్టీ పదవుల విషయంలో పూర్తిగా నిరక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు.ఢిల్లీలో సోనియాగాంధీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మీనాక్షినటరాజన్ ఉన్నప్పటికీ.. ఏఐసీసీ ప్రకటించిన ఐదు కమిటీల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం కల్పించకుండా మొండిచెయ్యి చూపారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ మహిళలకు చట్టసభల్లో 33శాతం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజ ర్వేషన్ కల్పించేందుకు పార్లమెంట్ ఉభయసభల్లో మహిళా బిల్లును తక్షణమే అమల్లోకి తీసుకురావాలని రాహుల్ గాంధీ డిమాండ్‌చేస్తున్నారు. కానీ తమ పార్టీ పదవుల విషయం లో మాత్రం మహిళలకు 33 శాతం ఎందుకు అమలుచేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు.గత శుక్రవారం ప్రకటించిన ఐదు కమిటీల్లో మొత్తం 66మంది ఉండగా, మహిళలకు ఆరుగురికి మాత్రమే చోటివ్వడంపై విస్మయం వ్యక్తమవుతోంది. 'మహిళల ఓట్లు కావాలి.. మహి ళలు పార్టీ కోసం పనిచేయాలి.. పదవుల పంపకం వచ్చేసరికి చిన్నచూపా' అని నారీమణులు మండిపడుతున్నారు. ఒకవైపు మహిళలకు కమిటీల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించలేదని ఆవేదనతో ఉండగానే మరోవైపు రాజకీయ వ్యవహారాల కమిటీలో సీనియర్ నాయకులను పక్కనపెట్టారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతే కాకుండా ఒకరిద్దరు నాయకులకు రెండు కమిటీల్లో అవకాశం కల్పించడం.. కొందరు సీనియర్ నాయకులు, కొందరు మంత్రులను పక్కనపెట్టడం ఏంటనీ..? ప్రశ్నిస్తు న్నారు.కాగా, కాంగ్రెస్ పార్టీలో అత్యంత ప్రాధాన్యంగా భావించే రాజకీయ వ్యవహారాల కమిటీని 22మందితో ప్రకటించగా, మహిళల నుంచి మంత్రి సీతక్క, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరిలకు మాత్రమే అవకాశం కల్పించారు.మిగతా 20మందిలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూ టీ సీఎం భట్టివిక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు దామోదర రాజనరసింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, నాయకులు షబ్బీర్‌అలీ, అజారుద్దీన్, ప్రభు త్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, ప్రేమ్‌సాగర్‌రావుతో పాటు జెట్టి కుసుమకుమార్, ఈరవత్రి అనిల్ ఉన్నారు.అయి తే ఈ రాజకీయ వ్యవహారాల కమిటీలో మిగతా మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావుకు చోటు ఇవ్వక పోవడంపై అసంతృప్తితో ఉన్నారు. ఇక ఇప్పటి వరకు పీఏసీలో పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ సీఎల్పీ నేతలకు కూడా చోటు ఉండే ది, కానీ ఇటీవల ప్రకటించిన కమిటీలో పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హనుమంతరావు, జానారెడ్డిని విస్మరించడపై సొంత పార్టీ నేతలే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇక పీసీసీ సలహాదారు (అడ్వయిజరీ)కమిటీని 15మందితో ప్రకటించినప్పటికీ.. మహిళల నుంచి మాజీమంత్రి గీతారెడ్డికి మాత్రమే అవకాశం కల్పించారు. ఈ కమిటీలోనూ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, సీఎం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పీసీసీ మాజీ అధ్యక్షుడు వీ హనుమంతరావు, జానారెడ్డి, కేశవరావు, మధుయాష్కీ గౌడ్, చిన్నారెడ్డి, అంజన్‌కుమార్‌యాదవ్, జగ్గారెడ్డి, జాఫర్ జావెద్, మాజీమంత్రి జీవన్‌రెడ్డి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ ఉన్నారు.అయితే ఈ కమిటీలో మహిళల నుంచి గీతారెడ్డికి చోటు ఇవ్వగా, ఆమె కొంత కాలంగా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. అయినప్పటికీ గీతారెడ్డితోపాటు మ రొకరికి అవకాశం కల్పిస్తే బాగుండేదనే అభిప్రాయం కాంగ్రెస్ మహిళా నేతల నుంచి వ్యక్తమవుతోంది. రాజ్యాంగ పరిరక్షణ కమి టీ (సంవిధాన్ బచావో)ను 16మందితో ప్రకటించగా, అదిలాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసిన ఓటమి చెందిన అత్రం సుగుణ, జూలూరి ధనలక్ష్మికి మాత్రమే అవకాశం ఇచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ కమిటీలో పీ వినయ్‌కుమార్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే శంకరయ్య, బాలునాయక్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, పార్టీ నాయకులు రాచమల్ల సిద్దేశ్వర్, కే సంతోష్, పులి అనిల్‌కుమార్, మాజిద్‌ఖాన్, జీ రాము లు, అర్జున్‌రావు, శౌరీ, కే వల్లభరెడ్డి, వీ శ్రీ కాంత్‌రెడ్డి ఉన్న విషయం తెలిసిందే.డీలిమిటేషన్ కమిటీని ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి నేతృత్వంలో ఏడుగురితో కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించిన కమిటీలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మిని మాత్రమే నియమించారు. ఈ కమిటీ లో వంశీచంద్‌రెడ్డి, గద్వాల విజయలక్ష్మితో పాటు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, పవన్ మల్లాడి, డీ వెంకటరమణ ఉన్నారు. ఇదిలాఉండగా పార్టీలో అత్యంత కీలకమైన పీసీసీ క్రమశిక్షణ కమిటీలో మహిళలను పూర్తిగా విస్మరించారు. పార్టీ సీనియర్ నేత, ఎంపీ మల్లు రవి చైర్మన్‌గా, పార్టీ సీనియర్ నేత శ్యామ్ మోహన్ వైస్‌చైర్మన్‌గా ఉండగా, నిరంజన్‌రెడ్డి, కుమార్‌రావు, జాఫర్ జావెద్, జీవీ రామ కృష్ణ సభ్యులుగా ఉన్నారు. ఆరుగురితో నియమించిన ఈ కమిటీకి అర్హులైన మహిళలు పార్టీలో దొరకడం లేదా..? అనే ప్రశ్నలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.ఇటీవలనే పీసీసీ మహిళా విభాగం అధ్య క్షురాలు సునీతారావు కూడా పార్టీకోసం కష్టపడిన మహిళలకు పదవు ల్లో అవకాశం కల్పించాలని గాంధీభవన్‌లోనే ఆందోళన చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీ పదవుల్లో పార్టీ కోసం కష్టపడిన వారికి సరైన ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ వినిపిస్తోంది.


# పచ్చదనం కరవవుతున్న ప్రకృతి వనాలు

**మహబూబ్ నగర్, జూన్ 2, పెన్ పవర్:** బీఆర్ ఎస్ ప్రభుత్వం..అధికారులు, ప్రజలు, పాలకుల భాగస్వామ్యంతో ప్రతి మారుమూల ప్రాంతం, గిరిజన గూడెలలో సైతం పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు అయ్యాయని చెప్పవచ్చు. అంతేకాదు రహదారులు, ప్రభుత్వ, ప్రైవేటు యునిస్ట్యూషన్లో మొక్కలు నాటడంలో ముందుకు వెళ్ళింది. ఈ కార్యక్రమం ఓ యజ్ఞంలా.. ప్రభుత్వ లక్ష్యంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకున్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచడం..ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములోనే పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది. అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో పచ్చదనం పెంచడం.. ఆరోగ్యకర వాతావరణం లక్ష్యంగా పల్లె ప్రజలకు దూర ప్రాంతాలకు వెళ్ళకుంగా ఆ గ్రామములో పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలనే గత ప్రభుత్వం కంకణం కట్టుకుంది.అందుకు పల్లె ప్రకృతి వనం ఏర్పాటుకు ప్రతి గ్రామములో ప్రభుత్వ స్థలం ఉన్న చోట, అసలు స్థలం లేని చోటకూడా దాతల సహాకారంతో కావాల్సిన స్థలాన్ని సేకరించి ప్రకృతి వనాలు ఏర్పాటు చేసింది . ఈస్థలాలలో ఆకర్శనీయమైన పూల మొక్కలు, ఫలాలు, నీడను అందించే మొక్కలు, భవిష్యత్లో ఆర్థికమూలాలు అందించే ఎర్రచందనం, టేకు, ఆయుర్వేద మూళికలు సంబందించి మొక్కలు, వాకింగ్ చేయడానికి రెలింగ్ మార్గం, కూర్చోడానికి సిమెంట్ బెంచీలు, గుర్తు పట్టుకోవడానికి దిక్సూచి బోర్డులను రూ. లక్షలు వెచ్చించి నందనవనాలుగా 'పల్లె ప్రకృతి వనాలను రూపొందించింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఈ మొక్కలను సంవరక్షణ భాద్యతలో కూడా గ్రామ పంచాయతీ, అధికారులు సామూహికంగా పాలుపంచుకుంది. అందుకోసం గ్రామ పంచాయతీ ఆద్వర్యంలో 15వ, ఆర్థిక సంఘం నిధులు, పల్లె ప్రకృతి వనాల నిర్వహణ నిధులు, జీపీ నిధులలో అవసరమైనప్పుడల్లా వెచ్చించి ప్రకృతి వనాల సంవరక్షణ, కోసం మొక్కల కోనుగోలుతో పాటు నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించడం, చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేశారనాటి ప్రభుత్వం హాయంలో పల్లె ప్రకృతి వనాలకు సరిపడనిధులు, మొక్కలు ఏర్పాటు, పోషణ కోసం శ్రమ ఈపథకం ప్రారంభం నుంచి అన్ని పుస్కలంగా సమకూరాయి. అయితే పల్లె ప్రకృతి వనాల నిర్వహణ కోసం మండలంలోని 29 గ్రామాలలో ఉపాధిహామీ పథకం కింద కూలీలకు రూ.35.92 లక్షలు, అలాగే మెటీరియల్ వరక్స్ కోసం రూ.22.07లక్షలు ఖర్చు చేసింది అప్పటి ప్రభుత్వం.అంతేకాకుండా ఆయా పల్లె వనాలలో సుమారు 53వేల మొక్కలు నాటగా పచ్చని పల్లెలకు చూడ ముచ్చడగా నిలిచాయి ఈ పల్లె వనాలు. నేడు నిధులు లేక కనీసం పోషణ, పట్టింపు లేక పోయింది.ఒక ప్రభుత్వం ఓపథకాన్ని తీసుకువస్తే ఏ ప్రభుత్వం వచ్చినా తీసి వేయకుండా కొనసాగుతుంటాయో ఈ పల్లె ప్రకృతి వనాల సంవరక్షణ కోసం దీర్ఘకాలిక ప్రణాళికలకు లేక పోవడంతో గ్రామాలలోనే కాదు పట్టణాలలో ప్రకృతి వనాలు

'మసక' బారుతున్నాయని చెప్పవచ్చు. దీంతో లక్షలు వెచ్చించి తెచ్చిన మొక్కలకు నీళ్ళు పోషణ లేక ఎండి పోవడం.. పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి చిట్టడివిగా మారడం..కొన్ని గ్రామాలలో ప్రకృతి ఆనవాలు లేకుండా పోయాయి. అంతేకాకుండా ఏపుగా ఉన్న చెట్లను పార, గొడ్డలి కాముల కోసం చెట్లను మొండాలుగా నరికినారు. కొన్ని చోట్ల పార్క్ సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ పూర్తిగా ద్వంసం అయి పశువులు, మేకలు, గొర్లు పచ్చని చెట్లను తినడం వల్ల 'పల్లె వనాలు' పూర్తిగా నాశనం అయ్యాయి. పథకం ప్రారంభంలో పల్లె ప్రకృతి వనాలు చూడ ముచ్చటగా ఉండగా..నేడు అధికారులు, ప్రభుత్వం(పాలకుల) నిర్లక్ష్యం మూలంగా పల్లె ప్రకృతి వనాలు పచ్చదనం లేక కళతప్పాయి. ఇప్పటికైనా అధికారులు.. పాలకులు స్పందించి పర్యావరణాన్ని పెంపొందించే లక్ష్యంలో మసకబారుతున్న పచ్చని పల్లెలను రూపుదిద్దాలని యావత్ ప్రజానికం ఆకాంక్షిస్తుంది

# డ్రైవింగ్ స్కూల్స్ దందా

**నల్గోండ, జూన్ 2, పెన్ పవర్:** కారు అంటే ప్రతి ఒక్కరికి నడపాలని ఉంటుంది. అందుకే ఉద్యోగులు, యువత, గృహిణులు డ్రైవింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరుస్తుంటారు. దీన్ని అదునుగా చూసుకొని నల్లగొండ జిల్లాలో డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు రెచ్చిపోతున్నాయి. ఇష్టానుసారం ఫీజులు వసూలు చేస్తున్నారు. డ్రైవింగ్ నేర్పిస్తే రూ.4 వేలు నుంచి రూ.5 వేలు వసూలు చేస్తున్నారు. లైసెన్స్ ఇప్పిస్తామని చెప్పి అదనంగా మరో రూ.3 వేలు నుంచి రూ.4 వేలు వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా చెప్పాలంటే లైసెన్స్ ఇచ్చే అధికారం శిక్షణ కేంద్రాలకు లేదు. ఆర్టీఏ కార్యాలయంలో పెట్టే పరీక్షలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు తామే ఇప్పిస్తామంటూ నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం నల్లగొండ జిల్లాలో ఉన్న అన్ని డ్రైవింగ్ స్కూళ్లలో ఇదే తంతు జరుగుతుంది.డ్రైవింగ్ స్కూళ్లలో చేరేవారికి 20 రోజు లు వివిధ రకాల అంశాల్లో శిక్షణ ఇవ్వాలి. మొదట సి మ్యులేట్ప నేర్పించడంతో పాటు తరగతిలో పాఠాలు బోధించాలి. చివరి దశలో మాత్రమే వాహనంలో కూర్చోబెట్టి ప్రాక్టికల్ శిక్షణ ఇస్తారు. కానీ జిల్లాలో చాలా శిక్షణ కేంద్రాల్లో ఇవేమీ పాటించట్లేదు. వారం నుంచి 10 రోజుల పాటు రహదారులపై స్టీరింగ్ అప్పగించి తిప్పుతున్నారు. చాలా తక్కువ సమయంలో ఎక్కువ మందికి నేర్పిస్తున్నారు.ఆర్టీఏ కార్యాలయంలో ఎలాంటి పరీక్ష పెట్టకుండా డబ్బులకు ఆశపడి లైసెన్సు ఇప్పిస్తున్నారు. శిక్షణ ఇచ్చే ముందు రవాణా శాఖ అనుమతి కలిగిన రిజిస్టర్డు నంబరు వాహనాన్ని వినియోగించాలి. కానీ చాలా చోట్ల ఫిట్నెస్ లేని వాటిని రోడ్డెక్కిస్తున్నారు. నంబరు ప్లేట్ లేనివి, కాలపరిమితి తీరిన వాటిపై శిక్షణ ఇస్తున్నారు. ఒకే వాహనానికి అనుమతి ఉంటే రెండు, మూడు కార్లకు బోర్డులు పెట్టి శిక్షణ ఇస్తున్నారు.కరోనా తర్వాత ప్రైవేట్ వాహనాల వినియోగం అధికమైంది. కార్ల అమ్మకాలు భారీగా పెరిగా యి. ఇటీవలె కాలంలో ఆడా, మగ తేడా లేకుండా డ్రైవింగ్ నేర్చుకుంటున్నారు. దీన్ని ఆసరాగా చేసుకొని శిక్షణ కేంద్రాల నిర్వాహకులు వ్యవహరిస్తున్నారు.పూర్తి స్థాయిలో నడవడం నేర్పకుం డానే, భద్రతా సూచికలపై అవగాహన కల్పించకుండానే లైసెన్సు ఇప్పిస్తున్నారు. వాహనాన్ని ఎలా నడపాలని మాత్రమే చెబుతూ రహదారి నిబంధనలపై పూర్తి స్థాయిలో చెప్పట్లేదు. ఈ కారణంగా ఇటీవల కాలంలో రహదారి ప్రమాదాలు పెరుగుతున్నాయి.అనుమతి పొందిన డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ ఎలా ఇస్తున్నారు. డ్రైవింగ్కు వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు నిఘా పెట్టాలి. జిల్లాలో ఎక్కడా ఇలాంటి తనిఖీలు జరగడం లేదు. దీంతో




శిక్షణ ఇస్తున్నవారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. శిక్షణ కేంద్రాలను ఆన్లైన్ చేయకపోవడం నియంత్రనణ చేయడం లేదు.కొన్ని డ్రైవింగ్ స్కూళ్లలో అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉందని నిపుణులు తెలుపుతున్నారు. డ్రైవింగ్ స్కూళ్లలో శిక్షణ, వినియోగిస్తున్న వాహనాల స్థితి, ఫీజుల తీరుపై రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టాలి.డ్రైవింగ్ నేర్పిస్తున్న వాహనం ఎన్ని కిలోమీటర్లు తిరిగిందో పరిశీలించడం లేదు. రికార్డుల్లో పేర్కొన్న నంబరు కలిగిన వాహనం రోడ్లపై కనిపించదు. కొన్ని స్కూళ్లకు అనుమతి గడువు దాటినా శిక్షణలు ఇస్తున్నారు. ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో కీలకమైన డ్రైవింగ్ శిక్షణపై పర్యవేక్షణ పెంచాల్సిన అవసరముంది.

# అడ్డంగా బుక్కైన సన్నీ...

**హైదరాబాద్, జూన్ 2 పెన్ పవర్:**
భయ్యా సన్నీ యాదవ్ .. ఈపేరు తెలుగు రాష్ట్రాల్లో పెను దుమారం రేపుతోంది. మీడియా ఛానెల్స్ అయితే వరుస కథనాలతో ఓ రేంజ్ లో ఉతికి ఆరేస్తున్నాయి. తెలంగాణలో నల్గొండ జిల్లాకు చెందిన ఇతను ఓ యూట్యూబర్. బైక్ రైడర్. దేశ , విదేశాలకు బైక్ పై తిరుగూ అక్కడ సంస్కృతీ సంప్రదాలను ఎక్స్ ఫ్లోర్ చేస్తూ వీడియోలు చేస్తుంటాడు. అలా తీసిన వీడియోలను భయ్యా సన్నీ యాదవ్ పేరుతో ఉన్నయ్యూట్యూబ్ ఛానెల్ లో పబ్లిష్ చేస్తుంటాడు. ఈ నేపథ్యంలో ఇటీవల సన్నీ బైక్ పై పాకిస్ధాన్ వెళ్లాడు. అక్కడ వివిధ ప్రాంతాలు తిరుగూ వీడియోలు చేసాడు. ఇప్పుడు ఈ పర్యటన వివాదంగా మారింది. ఎన్ ఐఏ కి అనుమానం రావడంతో సన్నీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం..హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రాను ఇటీవల ఎన్ ఐఏ అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్ ముసుగులో దేశభద్రతకు ముప్పువాటిల్లే సమాచారం పాక్ ఉగ్రవాదులకు లీక్ చేసిందనే ఆరోపణలపై జ్యోతి మల్హోత్రా ఎన్ ఐఏ అదుపులో ఉంది. విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో తాజాగా అదే కోవలోకి భయ్యా సన్నీ యాదవ్ చేరారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం ఇటీవల బైక్ పై పాకిస్తాన్ వెళ్లిన సన్నీయాదవ్ సుమారు ఆరునెల పాటు పాకిస్తాన్ లో వివిధ ప్రాంతాలు తిరుగుతూ ,వీడియోలు చేస్తూ ..సరిగ్గా పెహల్గామ్ దాడికి 12రోజులు ముందుగా పాకిస్తాన్ నుంచి హైదరాబాద్ కు వచ్చినట్లు సమాచారం.వ్లాగర్ అన్నాక మరో దేశం వెళ్లడం తప్పులేదని అనుకోవచ్చు. కానీ సరిగ్గా ఏడు నెలల క్రితం పాకిస్తాన్ లో జకీర్ నాయక్ తో భయ్యా సన్నీ యాదవ్ ఓ సమావేశంలో పాల్గొనడం, అక్కడ జకీర్ తో వన్ టూ వన్ మాట్లడటం పెనుదుమారం రేపుతోంది. ఎందుకంటే ఈ జకీర్ నాయక్ ఓ ముస్లిం మత ప్రభోధకుడు. ఇతని ప్రసంగాలు మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొట్టేలా ఉండటంతో భారత్ ఇతనిని దేశ బహిష్కరణ చేసింది. ఇతని వీడియోలను నిషేధించింది. అంతేకాదు జకీర్ పై ఎన్ ఐఏ ఛార్జిషీట్ దాఖలు చేసింది. రెడ్ కార్నర్ నోటీసులు సైతం ఇచ్చింది. కానీ అరెస్ట్ నుంచి తప్పించుకుని ఇతర దేశాల పౌరసత్వం సాకుగా చూపి తిరుగున్నాడు ఈ దేశ శత్రువు. అంతలా భారత్ లో ఆంక్షలు విధించిన జకీర్ తో గత ఏడాది అక్టోబర్ 28వ తేదిన పాకిస్తాన్ పర్యటనలో ఉన్న సన్నీ యాదవ్ కలిశారు. జకీర్ ప్రసంగిస్తున్న సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పుడు ఆ వీడియో వైరల్ కావడంతో అనేక అనుమానాలు బలపడుతున్నాయి.జకీర్ సమావేశంలో సన్నీయాదవ్ జకీర్ ను ఓ ప్రశ్న అడుగుతాడు. హిందూ ధర్మం ప్రపంచానికి చాలా ఇచ్చింది. యోగా పేరుతో పిట్ నెస్, ఆయుర్వేదంతో ఆరోగ్యం, వేదా ద్వారా జ్ఞానాన్ని ఇస్తోంది. మరి మీ ఖురాన్ ప్రపంచానికి ఏం ఇస్తుంది..? అనే ప్రశ్న జకీర్ ను అడుగుతాడు సన్నీ యాదవ్. జకీర్ మాట్లడుతూ.. మీ హిందువుల్లో ఎంతమంది యోగా చేస్తున్నారు అని సన్నీని ప్రశ్నిస్తాడు. 1లేదా 2శాతం ఉంటారని సన్నీ సమాధానం చెబుతాడు. జకీర్ మాట్లడుతూ.. మా ముస్లింలు రోజులో ఐదుసార్లు ఖురాన్ చదువుతారంటూ మొదలు పెట్టి ఖురాన్ ప్రసిద్ధి గురించి, హిందూ ధర్మంతో పోల్చుతూ అవహేళన చేసేలా మాట్లడతాడు. ఇప్పుడు ఈ వీడియో వైరల్ గా మారింది.జకీర్ సమావేశంలో సన్నీపై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. జకీర్ సమవేశం అంటే ప్రత్యేకంగా ఓ మతానికి చెందిన అంతరంగిక సమావేశంలా ఉంటుంది. అతి కొద్దిమందిని మాత్రమే జకీర్ తో మాట్లడేందుకు అనుమతిస్తారు. సమావేశానికి ఇతర మతస్దులను రానివ్వరు. ఈ నేపథ్యంలో సన్నీ ఎలా ఈ సమావేశంలోనికి వెళ్లగలిగాడు. నేరుగా జకీర్ ను ప్రశ్నించాడంటే ఆ ప్రశ్నల వెనుక ఎవరున్నారు..? ఒక్కడుగా అంత సహసం చేయలేడు. అంతలా నమ్మకంగా ఉన్నాడంటే సన్నీ యాదవ్ వారికి ఏం సహకరిస్తున్నాడు. ఇవే అనుమానాలు ఈరోజు ఎన్ ఐఏ అదుపులో సన్నీ యాదవ్ విచారణ ఎదుర్కొనే పరిస్దితికి తీసుకొచ్చాయి.సన్నీ యాదవ్ ను ఎన్ ఐఏ అదుపులోకి తీసుకున్న తరువాత సన్నీ తండ్రి మీడియాతో మాట్లడుతూ ఫిబ్రవరి నెలలో నా కొడుకు సన్నీ పాకిస్తాన్ వెళ్లాడు. నెలన్నర మాత్రమే ఉండి మార్చిలో ఇండియా వచ్చేశాడని చెబుతున్నాడు. ఫిబ్రవరిలో వెళితే అక్టోబర్ లో జకీర్ తో సమావేశంలో ఎలా సన్నీ పాల్గొన్నాడు..? ఇదిలా చెన్నైలో తన స్నేహితుడు చెర్రీ మాట్లడుతూ సన్నీ యాదవ్ నన్ను కలవడానికే చెన్నై వచ్చాడని ,తప్పుడు ప్రచారం చేయొద్దంటూ , నిన్న ఓ వీడియో పోస్ట్ చేశాడు. ఈరోజు జకీర్ వీడియో వైరల్ కావడంతో, తాను పోస్ట్ చేసిన వీడియో డిలీట్ చేసేశాడు చెర్రీ. ఇలా ఎందుకు చేశాడు. ఇవే అనేక అనుమానాలకు తావిస్తోంది. జ్యోతి మల్హోత్రాలా సన్నీ కూడా పాక్ తీవ్రవాదులతో చేతులు కలిపాడా, లేక కాకతాళియంగా ఇవన్నీ జరిగాయా అనేది ఎన్ ఐఏ విచారణలోనే తేలాల్సి ఉంది.

# పార్టీల్లో రెబల్స్ బెడద...

**హైదరాబాద్, జూన్ 2 (న్యూస్ పల్స్)**
తెలంగాణలో రెబల్స్ పార్టీలకు తలనొప్పిగా మారాయి.ఒకటి ప్రాంతీయ పార్టీ. ఇంకో రెండు జాతీయ పార్టీలు. ఆ మూడు పార్టీల్లో ఆ ముగ్గురు సీనియర్ లీడర్లు. జీవన్‌రెడ్డి ఫక్తు కాంగ్రెస్ వాది. కవిత బీఆర్ఎస్‌లో, తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. ఇక రాజాసింగ్ కట్టర్ హిందూ. బీజేపీ కోర్ ఐడియాలజీకి దగ్గరగా మాట్లాడుతుంటారు. అయితే ఈ ముగ్గురు నేతలు ఇప్పుడు సొంత పార్టీల అగ్రనేతలే టార్గెట్‌గా బాణాలు వదలుతున్నారు. ఇందులో ఒక్కొక్కరిది ఒక్కో పరిస్థితి.ప్రస్తుతం తెలంగాణలో ప్రైమ్ టైమ్ డిబేట్గా ఉంటున్న టాపిక్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యవహారం. ఇంతకాలం పార్టీలో ప్రతి ఒక్కరూ అత్యంత క్రమశిక్షణతో వ్యవహరించిన ఆమె..ఇప్పుడు ఏకంగా అన్న కేటీఆర్ టార్గెట్ విమర్శలు సంధిస్తున్నారు. ఆమె రాసిన లెటర్, ఆపై సంచలన కామెంట్స్, తర్వాత ఆఫ్ ది రికార్డులో చేసిన కామెంట్స్‌తో బీఆర్ఎస్‌లో ప్రకంపనలకు తెరలేపింది.కవిత స్టేట్‌మెంట్స్ ప్రత్యర్థి పార్టీలకు అస్త్రంగా మారడంతో కారు పార్టీ లీడర్లకు మింగుడు పడడం లేదు. బీజేపీ బీఆర్ఎస్ విలీనం.. కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ చేస్తున్న కామెంట్స్ సొంత పార్టీ నేతలను ఇరుకున పెడుతున్నాయి. పోనీ కవితపై చర్యలు తీసుకుందామంటే.. పరిస్థితి ఎలా ఉంటుందో అంతు చిక్కడం లేదట. ఇలా బీఆర్ఎస్ పార్టీకి కొరకరాని కొయ్యలా తయారయ్యారు ఎమ్మెల్సీ కవిత.క్రమశిక్షణకు మారు పేరుగా ఉండే కాషాయ పార్టీలో కూడా కల్లోలం మొదలైంది. గత కొంతకాలంగా బీజేపీలో నివురుగప్పిన నిప్పులా ఉన్న.. ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యవహారం భగ్గుమంటుంది. రాజాసింగ్ ఎక్కుపెడుతున్న మిసైల్స్‌తో..సొంత పార్టీ లీడర్లు గందరగోళంలో ఉన్నారట. రాజాసింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారట. గతంలో సొంత పార్టీ రాష్ట్ర ముఖ్య నేతలను పాత ఇనుప సామానుతో పోల్చి చర్చకు తెరలేపారు రాజాసింగ్.లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కవిత వాఖ్యలను కోట్ చేస్తూ..తమ పార్టీ నేతలకు మరింత ఇరుకున పెడుతున్నారు. పార్టీలో దొంగలున్నారని..మంచి ప్యాకేజీ ఇస్తే ఎవరితోనైనా పొత్తు పెట్టుకుంటారంటూ రాజాసింగ్ చేసిన కామెంట్స్ కమలం పార్టీలో హాట్ టాపిక్‌గా మారాయి. రాజాసింగ్ వ్యాఖ్యలపై స్పందించేందుకు ఏ ఒక్క నేత ముందుకు రావడం లేదు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే బీజేపీలో..రాజాసింగ్ ఎక్కుపెడుతున్న బాణాలకు సమాధానం ఇచ్చుకోలేకపోతున్నారు. బీజేపీ నాయకత్వం సైలెంట్‌గా ఉంటున్న.. రాజాసింగ్ మాత్రం రోజుకో మిస్సైల్‌ను పేల్చుతున్నారు. ఒకవేళ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై చర్యలు తీసుకుంటే ఏం జరుగుతుందోనన్న ఆందోళన ఆ పార్టీ నేతల్లో ఉందట. అందుకే ఏ ఒక్క నేత కిమ్మనడం లేదట.కాంగ్రెస్ పార్టీలో కూడా ఓ సీనియర్ లీడర్ అసంతృప్తి గళం రాష్ట్ర నేతలకు హెడెక్‌గా మారిందట. హస్తం పార్టీలో సీనియర్ లీడర్‌గా పేరున్న మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వ్యవహారం కొన్నాళ్లుగా హాట్ టాపిక్ ఉంటోంది. జగిత్యాలలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్‌లో చేరినప్పటి నుంచి జీవన్ రెడ్డి వ్యవహారం పార్టీకి తలనొప్పి గా మారిందట. పార్టీ ఫిరాయింపులతో మొదలుకొని..ఈ మధ్య జగిత్యాల జిల్లా పర్యటనకు వెళ్లిన పలువురు మంత్రులు ఎదుటే తన వాయిస్ వినిపిస్తూ జీవన్‌రెడ్డి చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి.మంత్రి పొంగులేటి జగిత్యాలకు వచ్చిన సందర్భంగా మీరే రాజ్యం ఏలుకొండంటూ జీవన్ రెడ్డి చేసిన కామెంట్స్ కాక పుట్టించాయి. అంతకు ముందు జానారెడ్డి, రేవంత్ రెడ్డిలకన్నా తానే సీనియర్ అని%ౌ% పార్టీ ఫిరాయింపులు సరికాదంటూ ఆయన వదిలిన బాణాలు ఎవరెవరికో తగిలాయి. ఇలా జీవన్ రెడ్డి వ్యవహారం హస్తం పార్టీని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నా%ౌ% ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితి. ఇలా ఆ ముగ్గురు నేతల తీరు..ఆ మూడు రాజకీయ పార్టీలను ఉక్కపోతకు గురిచేస్తుంది. ఈ ముగ్గురు విషయంలో మూడు పార్టీలకు ఏం చేద్దామన్నా ముందు నుయ్యి.. వెనక గొయ్యిలా మారిందట. చూడాలి మరి.. వీరి అసంతృప్తి గళానికి ఆయా పార్టీల అగ్రనేతలు ఎలాంటి ముగింపు ఇస్తారో.

రాజాసింగ్ ఆరోపణలు

తెలంగాణ బీజేపీలో మరోసారి అంతర్గత విభేదాలు తెరపైకి వచ్చాయి. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన తాజా వ్యాఖ్యలు పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తనకు వ్యతిరేకంగా కరీంనగర్ నుంచి యుద్ధం మొదలైందంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇది ప్రత్యక్షంగా చెప్పకపోయినా, పరోక్షంగా బీజేపీ నాయకుడు బండి సంజయ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇప్పటికే గతంలో కిషన్ రెడ్డి, రాజాసింగ్ మధ్య బండి సంధి కుదిర్చిన విషయం తెలిసిందే. తాజాగా రాజాసింగ్ తిరిగి సంజయ్‌పైనే వ్యాఖ్యలు చేయడంతో, కమలదళంలో అంతర్గత కలహాలు మరింత తీవ్రరూపం దాల్చినట్టు కనపడుతోంది.ఇదిలా ఉంటే, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేయాలన్న ప్రతిపాదన జైలులో ఉన్న సమయంలోనే తన వద్దకు వచ్చిందని ఆమె వెల్లడించారు. తాను పార్టీకి వీడ్కోలు చెప్పేలా కుట్ర జరుగుతోందని ఆరోపించారు. దీనికి కొనసాగింపుగా, తాను కేసీఆర్‌ను మాత్రమే నాయకుడిగా చూస్తానని, ఇతరుల నాయకత్వాన్ని తాను అంగీకరించనని వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలపై స్పందించిన రాజాసింగ్, కవిత చేసిన ఆరోపణల్లో నిజమెంత ఉందని అన్నారు. పెద్ద మొత్తంలో ప్యాకేజీ వస్తే తమ నేతలు ఇప్పటికే బీఆర్ఎస్‌తో కలిసిపోతారని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలోనూ తమ నేతలు ఇతర పార్టీలతో సంబంధాలు పెట్టుకుని బీజేపీకి నష్టం తెచ్చారని ఆరోపించారు.

# సార్ సైలెన్స్ వెనుక స్ట్రాటజీ..

**మెదక్, జూన్ 2 (న్యూస్ పల్స్)**
బీఆర్ఎస్. కేసీఆర్ సారథ్యంలో నడుస్తున్న ఆ పార్టీ అధికారంలో ఉన్నా..అపోజిషన్‌లో ఉన్నా..25 ఏళ్లుగా లైమ్‌లైట్‌లో ఉంటూ వస్తోంది. 14 ఏళ్ల పోరాటం, 10 పదేళ్ల అధికారమంతా..బీఆర్ఎస్, కేసీఆర్ చుట్టే తిరిగింది. ఇప్పుడు ఏడాదిన్నరగా అసలు సిసలు అపోజిషన్ రోల్‌లో ఉన్న బీఆర్ఎస్ సెంట్రిక్‌గానే రాష్ట్రంలో రాజకీయ రచ్చ నడుస్తోంది. కాకపోతే ఇప్పుడు బీఆర్ఎస్ కాస్త క్లిష్టమైన పరిస్థితులను ఫేస్ చేస్తోంది. అధికార పక్షం నుంచి కేసులు, ఆరోపణల బెడద ఓ వైపు ఉంటే..పార్టీలో ఇంటర్నల్ రచ్చ కాకరేపుతోంది. అయితే ఏం జరిగినా..ఎంత పెద్ద రచ్చ జరుగుతున్నా రెస్పాండ్ కాకపోవడం మాత్రం చర్చకు దారితీస్తోంది.కవిత లెటర్ రాశారు. ఆ లేఖ బయటికి వచ్చింది. ఆ తర్వాత ఆమె మీడియాతో మాట్లాడుతూ కోవర్టులు, దెయ్యాలన్న ప్రస్తావన తెచ్చారు. అంతటితో ఆగకుండా మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్‌ను టార్గెట్ చేస్తూ నాతో పెట్టుకోవద్దంటూ వార్నింగ్ ఇచ్చారు.పైగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనం కుట్ర అన్నారు..అయినా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం స్పందించడం లేదు. ఇది ఒక్కటే కాదు చాలా విషయాల్లో కేసీఆర్ మౌనంగానే ఉంటూ వస్తున్నారు. ఏ విషయంలోనూ ఆయన పెద్దగా రెస్పాండ్ కావడం లేదు. పార్టీలో ఇంత హడావుడి నడుస్తున్నా ఆయన ఎందుకు రియాక్ట్ కావడం లేదో ఆ పార్టీ నేతలకు అస్సలు అంతు చిక్కడం లేదట.కూతురు కవిత లిక్కర్ కేసులో విచారణ ఎదుర్కోవడం, తీహార్ జైలుకు వెళ్లి రావడం జరిగినా కేసీఆర్ పెద్దగా స్పందించలేదు. కేటీఆర్ ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ, ఈడీ విచారణను ఫేస్ చేశారు. ఇప్పుడు మరోసారి ఆయనకు ఏసీబీ నుంచి పిలుపొచ్చింది. అయినా ఈ కార్ రేస్ కేసుపై కేసీఆర్ ఒక్కసారి కూడా మాట్లాడలేదు. ఇక కాళేశ్వరం కమిషన్ ఏకంగా కేసీఆర్‌కే నోటీసులు జారీ చేసింది. జూన్ 5న వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసుల్లో పేర్కొంది. ఎప్పటిలాగే కాళేశ్వరం కమిషన్ నోటీసులు, విచారణపై కూడా కనీసం ఒక్క మాట కూడా మాట్లాడలేదు కేసీఆర్మొన్నా మధ్య



వరంగల్‌లో నిర్వహించిన పార్టీ సిల్వర్ జూబ్లీ సభలో కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన కేసీఆర్ మళ్లీ ఫాంహౌస్‌కే పరిమితం అయ్యారు. ఏడాదిన్నర కాలంగా ప్రతిపక్ష నేతగా కేసీఆర్ మౌనంగానే ఉంటున్నారు. సాధారణంగా అధికారంలో ఉన్నప్పటి కంటే అపోజిషన్‌లో ఉన్నప్పుడే స్ట్రాంగ్ వాయిస్ వినిపిస్తుంటారు లీడర్లు. పైగా ప్రధాన పక్ష పార్టీ అధినేత, లీడర్ ఆఫ్ అపోజిషన్ అంటే రెగ్యులర్ ప్రెస్‌మీట్లు, అధికారాన్ని కార్నర్ చేయడం వంటివి ఉంటాయి.అలాంటిది ప్రతిపక్షంలోకి వచ్చినప్పటి నుంచి మౌనంగా ఉంటూనే అంతా నడిపించుకుంటూ వస్తున్నారు కేసీఆర్. అయితే ఇప్పటివరకు ఎలా ఉన్నా ఇప్పుడు మాత్రం కేసీఆర్ మాట్లాడాల్సిన అవసరం ఉందంటున్నారు పార్టీ నేతలు. కవిత లెటర్, బీజేపీలో బీఆర్ఎస్ విలీనం అంటూ ఆమె చేసిన ఆరోపణలు, ఆ తర్వాత జరిగిన పరిణామాలు అన్నింటిపై కేసీఆర్ మాట్లాడితేనే అన్నింటికి తెరపడుతుందన్న అభిప్రాయం గులాబీ లీడర్ల నుంచి వినిపిస్తోంది.కాంగ్రెస్, బీజేపీ విమర్శలకు చెక్ పెట్టాలంటే కేసీఆర్ నోరు తెరవాల్సిందే అంటున్నారు నేతలు. ఇదే సమయంలో కేసీఆర్ మౌనం కూడా ఓ వ్యూహమే అన్నది మరి కొందరు నేతల వాదన. మరోవైపు కేసీఆర్ సైలెన్స్‌గా ఉండటం బీఆర్ఎస్‌కు లాభమా.? నష్టమా.? అనేదానిపై పార్టీలో ఒక్కొక్కరు ఒక్కో ఒపీనియన్ వ్యక్తం చేస్తున్నారట.కుటుంబంలో విభేదాలంటూ హడావుడి నడుస్తున్న టైమ్‌లో కేసీఆర్ మౌనంగా ఉండటం రాజకీయంగా పార్టీకి అంత మంచిది కాదంటున్నారు మరికొందరు లీడర్లు. అందుకే ఇంకా ఆలస్యం చేయకుండా బాస్ స్పందించి అవసరమైతే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, లేదంటే ఈ వ్యవహారాన్ని తాడో పేడో తేల్చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. లేదంటే అధికార కాంగ్రెస్‌తో పాటు బీజేపీకి ఈ వ్యవహారం అస్త్రంగా మారుతుందని..అంది బీఆర్ఎస్‌కు నష్టం చేస్తుందని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారట.

## తెలంగాణ ఏర్పాటులో బీజేపీదే కీలక పాత్ర

### కాంగ్రెస్, బీఆర్ఎస్లు ప్రజలను వంచించాయి

### ఈటల రాజేందర్



**హైదరాబాద్, జూన్ 2: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, కానీ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజల ఆకాంక్షలను వమ్ము చేశాయని బీజేపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. మూడు తరాల ఉద్యమ ఫలితంగా, వేలాది మంది బలిదానాల తర్వాత తెలంగాణ ఏర్పడిందని, ఆ త్యాగాలను ఈ పార్టీలు మర్చిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, "69 ఉద్యమంలో 369 మంది విద్యార్థులను బలి తీసుకున్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు తెలంగాణ ఇచ్చింది మేమేనని చెప్పుకోవడం సిగ్గుచేటు" అని విమర్శించారు. నిజంగా ఇచ్చే ఉద్దేశం ఉంటే 69లోనే తెలంగాణ ఏర్పడేదని అన్నారు. కాకినాడ తీర్మానంతో బీజేపీ రెండు రాష్ట్రాల సిద్ధాంతానికి జీవం పోసిందని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, "తెలంగాణ చిన్నమ్మ" సుష్మా స్వరాజ్ తెలంగాణ యువతకు, విద్యార్థులకు అండగా నిలిచారని, "బిడ్డలారా మీరు చావకండి, మేం ఉన్నాం" అని భరోసా ఇచ్చారని ఈటల గుర్తు చేసుకున్నారు. పార్లమెంట్లో బీజేపీ తెలంగాణకు మద్దతుగా నిలబడిందని, రాజ్నాథ్ సింగ్ నాయకత్వంలో రెండు రాష్ట్రాలు కావాల్సిందేనని స్పష్టం చేసిందని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, గత బీఆర్ఎస్ ప్రభుత్వం రెండూ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. నీళ్లు, నిధులు, ఉద్యోగాల కోసం వేలాది మంది పిల్లలు ప్రాణాలర్పించారని, కానీ ఆ త్యాగాలకు విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ కుక్కలు చింపిన విస్తర కాదు, గొప్ప రాష్ట్రంగా ఏర్పడే ఆస్కారం ఉంది" అని తాము పోరాడామని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ కంటే తక్కువ జనాభా ఉన్నప్పటికీ, తెలంగాణ రిచెస్ట్ స్టేట్గా ఉందని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దానిని తిరోగమనంలోకి తీసుకెళ్తోందని విమర్శించారు. బీజేపీ నాయకత్వంలో, మోదీ అండదండలతో తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గుర్తిస్తున్నారని అన్నారు. యావత్ తెలంగాణ సమాజం మార్పు కోరుకుంటోందని, భారతీయ జనతా పార్టీ తప్ప మరో మార్గం లేదని ప్రజలు భావిస్తున్నారని ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## ఆర్థిక క్రమశిక్షణ లోపించింది తెలంగాణ దివాలా తీసింది

### బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 2: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్రం ఆర్థిక క్రమశిక్షణ లోపించి దివాలా తీసిందని ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి అన్నారు. వందలాది మంది బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ, గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిపోయిందని ఆయన విమర్శించారు. సోమవారం తెలంగాణ బీజేపీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవంలో ఆయన ప్రసంగించారు.

"చిన్న రాష్ట్రమైన తెలంగాణకు ఆర్థిక వనరులు పుష్కలంగా ఉన్నాయి, కానీ ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల అన్ ప్రొడక్టివ్ స్కీమ్లకు నిధులు మళ్లించి రాష్ట్రాన్ని ఆర్థికంగా దెబ్బతీశారు" అని ఏవీఎన్ రెడ్డి ఆరోపించారు. విద్య, వైద్య రంగాలను నిర్లక్ష్యం చేశారని, వాటికి కేటాయించాల్సిన నిధులను ఇష్టారాజ్యంగా ఇతర పథకాలకు మళ్లించారని దుయ్యబట్టారు. దీనివల్ల సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోయాయని, విద్యా ప్రమాణాలు పడిపోయాయని ఆరోపించారు. జాతీయ స్థాయిలో విద్యారంగానికి సగటున 15% బడ్జెట్ కేటాయిస్తుంటే, తెలంగాణలో గత ప్రభుత్వం 6.3%, ప్రస్తుత ప్రభుత్వం 7.5% మాత్రమే కేటాయించడం దారుణమని అన్నారు. దీనివల్ల విద్యారంగం తీవ్రంగా నష్టపోతోందని, యువతకు ఉద్యోగావకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. అన్ ప్రొడక్టివ్ స్కీమ్లపై మారటోరియం విధించి, ఆ నిధులను విద్య, వైద్యం వంటి కీలక రంగాలకు మళ్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ అందక విద్యార్థులు, బిల్లులు రాక కాంట్రాక్టర్లు, జీతాలు సరిగా అందక ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఏవీఎన్ రెడ్డి అన్నారు. రిటైర్మెంట్ ఏజ్ను పెంచి, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ప్రభుత్వాలు తప్పించుకుంటున్నాయని ఆరోపించారు. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారం భారతీయ జనతా పార్టీయేనని, తెలంగాణ ప్రజలకు బీజేపీ మాత్రమే ప్రత్యామ్నాయమని ఆయన స్పష్టం చేశారు.

## తెలంగాణ ఏర్పాటులో బీజేపీది కీలక పాత్ర

### కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలను వంచిస్తోంది

### బీజేపీ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి

**హైదరాబాద్, జూన్ 2: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీది కీలక పాత్ర అని, మొట్టమొదట కాకినాడ తీర్మానంతో తెలంగాణకు బీజం వేసిందే బీజేపీ అని ఆ పార్టీ సీనియర్ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో, గాలి వాగ్దానాలతో ప్రజలను వంచిస్తోందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. సోమవారం తెలంగాణ బీజేపీ కార్యాలయంలో జరిగిన తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకల్లో ఆయన ప్రసంగించారు.

"నా తెలంగాణ కోటి రతనాల వీణ" అని గుర్తు చేస్తూ, సుష్మా స్వరాజ్ వంటి నేతల త్యాగాలను ఆయన స్మరించుకున్నారు. ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీలు ఉద్యమ స్ఫూర్తితో సమరభేరి మోగించాయని, ఎంతో మంది జైలు పాలయ్యారని అన్నారు. వారి త్యాగాల సాక్షిగా, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజలను గాలికి వదిలేసిందని దుయ్యబట్టారు.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను చిత్తశుద్ధితో నెరవేర్చాలని, ముఖ్యంగా తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటి నేతల కృషితో కేంద్రం నుంచి తెలంగాణ అభివృద్ధికి అనేక నిధులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలు చేయకుండా, కేంద్రం చేస్తున్న కార్యక్రమాలకు సహకరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.కొందరు కాంగ్రెస్ నాయకులు సైనికుల త్యాగాలను, ఆపరేషన్ సింధూర్ను అపహాస్యం చేస్తున్నారని, ఇటువంటి చర్యలను మానుకోవాలని హితవు పలికారు. ప్రపంచమంతా నివ్వెరపోయేలా ఉగ్రవాదాన్ని మట్టుపెడుతూ, ప్రధాని మోదీ ప్రపంచ నాయకుడిగా ఎదిగారని కొనియాడారు. అమరవీరుల సాక్షిగా, సమగ్ర అభివృద్ధి చెందిన తెలంగాణగా, అన్ని వర్గాల శ్రేయస్సుతో ముందుకు సాగడం బీజేపీతోనే సాధ్యమని పొంగులేటి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు.

# లోకేష్ కు పదోన్నతి... ఏకాభిప్రాయం సాధించిన టీడీపీ



**కడప, జూన్ 2, పెన్ పవర్:** లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు. టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహం పక్కా ఉంటుంది. పార్టీలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దాని కోసం బలంగా చర్చ జరగాలని భావిస్తారు. ఏకాభిప్రాయానికి ఎక్కువ శాతం ప్రయత్నిస్తారు. అందుకు తగ్గట్టు సానుకూలత వచ్చిన తరువాతే నిర్ణయం తీసుకుంటారు. ఆది నుంచి అదే వ్యూహం. ఇప్పుడు లోకేష్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి విషయంలో సైతం అదే ఫార్ములాను అనుసరించారు. మహానాడు వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటన ఉంటుందని అంతా భావించారు. అనుకూల మీడియాలో సైతం దీనిపైనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. వ్యతిరేక మీడియాలో సైతం ఇదే హైలెట్ అయ్యింది. కానీ అందరి అంచనాలను తెరదించుతూ..మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ వ్యక్తమైంది. అయితే ఈ విషయంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు. ఈసారి టీడీపీ మహానాడు అజెండా చూస్తే లోకేష్ ను ప్రాజెక్టు చేసేందుకు పక్కగా పనిచేసిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే టీడీపీ భావి నాయకుడిగా లోకేష్ ను చూపించే ప్రయత్నం గట్టిగానే జరిగింది. యనమల రామక్రిష్ణుడు లాంటి సీనియర్ నేతలు పక్కకు వెళ్లిపోయారు. కింజరాపు రామ్మోహన్ నాయుడులాంటి నేతలు క్రియాశీలకంగా కనిపించారు. మహానాడు వేదికగా జూనియర్లకు ఈసారి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అచ్చంగా చెప్పాలంటే లోకేష్ టీమ్ తోనే మాట్లాడించారన్న మాట. దాదాపు మాట్లాడిన వారంతా ఎన్టీఆర్, చంద్రబాబుతో పాటు లోకేష్ గురించి ప్రస్తావించారు. తద్వారా వారిద్దరి తరువాత టీడీపీ పగ్గాలు లోకేష్ కే అని తేలిపోయింది. ఈ విషయంలో చంద్రబాబు ఆలోచనకు తగ్గట్టుగానే మహానాడులో వ్యూహం ప్రకారం అంతా జరిగిపోయింది. అలా పూర్తి చేశారు కూడా.నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని తన చేతిలో పెట్టుకున్నారు చంద్రబాబు. సగటు టీడీపీ కార్యకర్త అభిప్రాయం తెలుసు. వారి విషయంలో ఎలా వ్యవహరించాలో చంద్రబాబుకు తెలుసు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన కొద్దిరోజులకే టీడీపీలో చేరారు. కానీ 1985 మధ్యంతర ఎన్నికల్లో పోటీచేయలేదు. కేవలం టీడీపీ వ్యవహారాలు చూసుకుంటానని ఎన్టీఆర్ కు చెప్పారు. అది మొదలు సగటు టీడీపీ నాయకుడి నుంచి కార్యకర్త వరకూ అందరితో సంబంధాలు ఏర్పాటుచేసుకున్నారు. అనతికాలంలోనే పార్టీ యావత్ ను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. 1995లో టీడీపీలో సంక్షోభ సమయంలో ఎన్నెన్నో ప్రశ్నలు, చిక్కుముళ్లను అధిగమించారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు, చివరికి నందమూరి కుటుంబసభ్యులు నందమూరి తారక రామారావును కాదని ..చంద్రబాబు వైపు మొగ్గుచూపారంటే పార్టీ శ్రేణుల్లో ఆయనపై అపార నమ్మకమే కారణం. అయితే దానిని వెన్నుపోటు అని..రాజకీయ దురాక్రమణ అని విశ్లేషకులు, ప్రత్యర్థులు రకరకాల పేర్లు పెట్టారు. కానీ ప్రజలు మాత్రం చంద్రబాబును ఆమోదించారు. పార్టీ శ్రేణులు మూడు దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో పనిచేసిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇప్పుడు లోకేష్ సైతం పార్టీ శ్రేణుల్లో అదే ఆత్మస్థైర్యాన్ని నింపారు. లోకేష్ క్రియాశీలకం అయిన తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల బాగోగులు చూసుకుంటున్నారన్న నమ్మకం కుదిరింది. దశాబ్ద కాలం కిందట ఇదే టీడీపీ శ్రేణులకు సైతం లోకేష్ పై ఎంతమాత్రం నమ్మకం లేకుండా పోయింది. కానీ పదేళ్లలో అన్నిరకాల ఇబ్బందులను అధిగమించారు లోకేష్. సీనియర్ల నుంచి కూడా అభ్యంతరాలు తొలగిపోయాయి. వారు సైతం లోకేష్ కు జైకొట్టక తప్పని పరిస్థితి. అటు చంద్రబాబు సమకాలీకులైన సీనియర్ల వారసులు సైతం లోకేష్ టీమ్ లోకి వస్తున్నారు. లోకేష్ వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలు తలెత్తుకొని తిరుగుతున్నారని.. వారిని అన్నివిధాలా కాపాడుకోవడంలో సక్సెస్ అయ్యారని మహానాడు వేదికగా టీడీపీ నాయకులతోనే చెప్పించారు. లోకేష్ కు ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వకపోవచ్చు కానీ..భవిష్యత్ లో పార్టీ పగ్గాలు ఆయనేవనని మాత్రం స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు.

# సూపర్ స్టార్ ఫ్యామిలీపై జగన్ పార్టీ దృష్టి



**గుంటూరు, జూన్ 2, పెన్ పవర్:**
వైఎస్ జగన్మోహన్ రెడ్డిపోయిన చోటే వెతుక్కుంటున్నారా? తన నుంచి దూరమైన వర్గాలను దరి చేర్చుకునే పనిలో పడ్డారా? సినీ రంగంపై ఫోకస్ పెట్టారా? వచ్చే ఎన్నికల నాటికి సినీ పరిశ్రమను తనవైపు తిప్పుకోవాలని చూస్తున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. మొన్నటి ఎన్నికల్లో టీడీపీ కూటమి ఘన విజయం సాధించింది. సినీ పరిశ్రమ ఎంతగానో సంతోషించింది. ముఖ్యంగా పవన్ కళ్యాణ్ జనసేన సంపూర్ణ విజయం సాధించడంతో సినీ ప్రముఖులు సైతం అభినందనలు తెలిపారు. అయితే సినీ పరిశ్రమ అంతా కూటమికి అండగా ఉందని భావించారు. కానీ మొన్నటి థియేటర్ల బంద్ నిర్ణయం వెనుక కుట్ర ఉందని.. పవన్ హరిహర వీరమల్లు చిత్రం అడ్డుకునేందుకేనని అనుమానాలు వ్యక్తమైన సంగతి తెలిసిందే. అయితే దీని వెనుక వైసీపీ హస్తం ఉందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. దీంతో వైసీపీకి చిత్ర పరిశ్రమకు చెందిన మనుషుల మద్దతు ఉందని అర్థమవుతోంది.అల్లు అర్జున్ఎపిసోడ్ అందరికీ తెలిసిన విషయమే. పవన్ కళ్యాణ్ జనసేన కూటమిగా వెళ్లింది. టీడీపీ, బీజేపీలతో కలిసి ప్రయాణించింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని ప్రత్యర్థిగా ప్రకటించింది. సరిగ్గా అటువంటి సమయంలోనే అల్లు అర్జున్ నంద్యాల వైసీపీ అభ్యర్థికి మద్దతు ఇచ్చారు. దీంతో కూటమికి వ్యతిరేకంగా ఆయన అభిమానులకు పిలుపునిచ్చినట్టు అయ్యింది. తద్వారా తాను కూటమికి వ్యతిరేకం అన్న సంకేతాలు ఇచ్చారు. ఎన్నికల ఫలితాల తరువాత, పుష్ప 2 విడుదల, ఆపై అల్లు అర్జున్ అరెస్టు సమయంలో సైతం వైసీపీ పూర్తిగా అల్లు అర్జున్ కు అండగా నిలిచింది. న్యాయ సహాయం అందించింది. తద్వారా అల్లు అర్జున్ రూపంలో తమకు మద్దతు ఉంటుందని ఒక అంచనాకు వచ్చింది.సూపర్ స్టార్ క్రిష్ణ విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్ ప్రత్యేకంగా స్పందించారు. ఈ రోజు క్రిష్ణ జయంతి. ప్రముఖులంతా సంతాపం తెలిపారు. తండ్రి జయంతి సందర్భంగా మహేష్ బాబు నాన్నా అంటూ ప్రేమగా పిలుచుకున్నారు. ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి సైతం నివాళులర్పించారు. నటుడిగా, దర్శకుడి, నిర్మాతగా ఎన్నో విజయవంతమైన చిత్రాలను ప్రేక్షకులకు అందించారు..సినీ ప్రియుల అభిమానాన్ని చూరగొన్న తెలుగు సినీ కథనాయకుడు, సాహస నిర్మాత జయంతి సందర్భంగా ఆయన సినీ రంగానికి, కళామతల్లికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళి అర్పిస్తున్నా.. అంటూ ఏపీ సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో ఒక పోస్టు షేర్ చేశారు.అయితే మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మాత్రం ఏమోషనల్ పోస్టు పెట్టారు. సినిమాల్లోనే కాదు..నిజ జీవితంలో కూడా సూపర్ స్టార్ క్రిష్ణ హీరోగా నిలిచారు. సినిమా రంగంలో ఆజాత శత్రువుగా పేరొందిన ఆయన టాలివుడ్ లో ఎన్నో ప్రయోగాలు చేసి సక్సెస్ అయ్యారు. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా, స్టూడియో అధినేతగా ఎన్నో బాధ్యతలు నిర్వర్తించారు. తెలుగుప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అల్లూరి పేరు చెబితే మన మనసులో క్రిష్ణ మెదులుతారు. రాజకీయాల్లో కూడా రాణించారు. నిర్మాతలు, కార్మికుల కష్టాల్లో నిలిచి పెద్ద మనసును చాటుకున్నారు. నాన్నకు అత్యంత ఆప్తులైన క్రిష్ణగారి జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాను అంటూ సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు. అయితే అప్పుడెప్పుడో క్రిష్ణ సోదరుడు ఘట్టమనేని ఆదిశేషగిరిరావుతో పాటు నివాళులర్పించిన ఫోటో షేర్ చేశారు. అయితే చాలా ఏళ్ల కిందటే జగన్ తో విభేదించి ఆదిశేషగిరిరావు టీడీపీలో చేరిపోయారు. అటు క్రిష్ణ అల్లుడు గల్లా జయదేవ్ కుటుంబమంతా టీడీపీలో ఉంది. ఇటువంటి పరిస్థితుల్లో జగన్ పోస్టు చూస్తుంటే మాత్రం క్రిష్ణ కుటుంబానికి దగ్గరయ్యే ప్రయత్నాలు అన్నట్టు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.


# ఏం చేయాలి... కేసీఆర్ అంతర్మథనం

**హైదరాబాద్, జూన్ 2, పెన్ పవర్:**
భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్), కేసీఆర్ రాజకీయ విజన్‌కు కేంద్ర బిందువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ పార్టీ కీలక పాత్ర పోషించింది. 2001లో స్థాపితమైన ఈ పార్టీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రాజకీయంగా సమీకరించి, 2014లో రాష్ట్ర సాధనను సాకారం చేసింది. కేసీఆర్ బీఆర్ఎస్‌ను గ్రామీణ, పట్టణ ఓటర్లను ఆకర్షించే విధంగా నిర్మించారు. సంక్షేమ పథకాలు, రైతు సమస్యలపై దృష్టి, రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు దీని బలం. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి, జాతీయ రాజకీయాల్లో పాత్ర పోషించాలనే కేసీఆర్ లక్ష్యం స్పష్టమైంది. అయితే, 2023 ఎన్నికల్లో ఓటమి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం పార్టీకి సవాళ్లను తెచ్చింది.తెలంగాణ జాగృతి, కేసీఆర్ కుమార్తె కవిత నేతృత్వంలో, తెలంగాణ సంస్కృతి, ఆకాంక్షలను బలోపేతం చేసే సాంస్కృతిక ఉద్యమం. ఇది కేసీఆర్ రాజకీయ దృష్టికి భావజాల బలాన్ని జోడించింది. తెలంగాణ జాగృతి సాహిత్యం, కళలు, సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో రాష్ట్ర గుర్తింపును బలపరిచింది. ఇది బీఆర్ఎస్‌కు భావజాల ఆధారాన్ని అందించింది. జాగృతి కార్యక్రమాలు యువత, మహిళలను ఆకర్షించడంలో కీలకంగా ఉన్నాయి. అయితే, కవిత రాజకీయ పరిణామాలు, ఇటీవలి ఆరోపణలు ఈ సంస్థ ప్రభావాన్ని కొంత దెబ్బతీశాయి.కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), కేసీఆర్ కుమారుడిగా, బీఆర్ఎస్‌లో రెండవ అతి ముఖ్యమైన నాయకుడిగా ఉన్నారు. ఆయనను 'మూడో కన్ను'గా పేర్కొనడం ఆయన వ్యూహాత్మక దృష్టి, ఆధునిక రాజకీయ సాంకేతికతలో నైపుణ్యాన్ని సూచిస్తుంది. కేటీఆర్ బీఆర్ఎస్‌లో యువ నాయకుడిగా, సామాజిక మాధ్యమాలను వినియోగించడంలో, పార్టీ సందేశాన్ని ఆధునిక ఓటర్లకు చేరవేయడంలో నైపుణ్యం కనబరిచారు. ఐటీ, పరిశ్రమల మంత్రిగా హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన పాత్ర గణనీయం. కేటీఆర్ పార్టీలో ఆధునికీకరణకు, యువతను ఆకర్షించడానికి కృషి చేస్తున్నారు. ఆయన సోషల్ మీడియా వేదికల్లో చురుకైన ఉనికి, ప్రతిపక్షాలపై సమర్థవంతమైన విమర్శలు బీఆర్ఎస్‌కు కొత్త ఊపును తెచ్చాయి. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత, కేటీఆర్‌పై పార్టీని పునరుద్ధరించే బాధ్యత ఉంది. ప్రతిపక్షంలో ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం, పార్టీ క్యాడర్‌ను ఏకతాటిపైకి తీసుకొచ్చే సవాల్ ఆయన ముందుంది.కేసీఆర్ రాజకీయ వ్యూహం బీఆర్ఎస్ (రాజకీయ శక్తి), జాగృతి (సాంస్కృతిక బలం), కేటీఆర్ (వ్యూహాత్మక ఆధునిక దృష్టి) కలయికతో బలపడింది. ఈ మూడు అంశాలు కేసీఆర్ నాయకత్వానికి సమగ్రతను అందిస్తాయి.: కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ స్థానిక సమస్యలను జాతీయ స్థాయిలో లేవనెత్తడం, జాగృతి ద్వారా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేయడం, కేటీఆర్ ద్వారా ఆధునిక రాజకీయ సాంకేతికతలను వినియోగించడం ఈ వ్యూహం బలాలు. 2023 ఎన్నికల ఓటమి, జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణలో ఆటంకాలు, కవితపై ఆరోపణలు వంటివి బీఆర్ఎస్‌కు సవాళు ‿గా ఉన్నాయి. కేటీఆర్ ఈ సవాళ్లను అధిగమించి, పార్టీని మళ్లీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

## మండలిలో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు విజయశాంతి, అద్దంకి దయాకర్, అమీర్ అలీ ఖాన్ , అంజిరెడ్డి, దయనంద్, తక్కెళ్ళపల్లి రవిందర్ రావు, వాణీదేవి, తెలంగాణ లేజిస్లేచర్ సెక్రెటరీ డా' నరసింహా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలకు ప్రధాని శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ: పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. . జాతీయ పురోగతికి అవిరళమైన కృషి చేసినందుకు ఈ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. గత దశాబ్దంలో, రాష్ట్ర ప్రజల 'జీవన సౌలభ్యాన్ని' పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రజలకు విజయాలు,సంపదలు కలిగేలా ఆశీర్వాదాలు లభించాలని కోరుకుంటున్నానని అయన అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్

**తిరుమల: పెన్ పవర్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సోను సూద్ దర్శించుకున్నారు. విఐపి విరామం సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా%ొ%.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో సోను మాట్లాడతూ%ొ% సిని పరిశ్రమలో అడుగుపెట్టి 25 ఏళ్లు పూర్తి చేసుకొని 26 ఏటా అడుగు పెట్టానని తెలిపారు. కళ్ళలగన్ లో నటించినట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన ప్రాజెక్ట్ నంబీ షూటింగ్ దశలో ఉందని%ొ%. ఈ సినిమాలో నటిస్తూ%ొ% దర్శకత్వం వహిస్తున్నట్లు తెలియజేశారు.

## తిరుమల శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల: పెన్ పవర్:** తిరుమల శ్రీంవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సంజయ్ మూర్తి కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి దుప్పల వెంకటరమణ, పల్లం రాజు మాజీ కేంద్రమంత్రి, నటుడు శుభలేఖ సుధాకర్,%శ్రా% శైలజ స్వామి వారికి జరిగే నైవేద్యం విరామం సమయంలో ఆలయం లోకి వెళ్లి మ్రొక్కులు చెల్లించుకున్నారు.

## న్యూయార్క్ లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**తెలంగాణ మరింతగా అభివృద్ధి చెందాలని ఎన్ఆర్ఐల ఆకాంక్ష.**

**నైటా ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ వేడుకలు, బాలోత్సవ్.**

**ఆకట్టుకున్న పిల్లల టాలెంట్ షో, మ్యూజికల్ నైట్.**

అమెరికా వాణిజ్య రాజధాని న్యూయార్క్ లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్ (నైటా) ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవతరణ వేడుకలతో పాటు బాలోత్సవ్ ను నిర్వహించారు. బెత్ పేజ్ కమ్యూనిటీ సెంటర్ లో జరిగిన ఈ ఉత్సవాలకు న్యూయార్క్ మెట్రో ప్రాంతంలో నివసించే తెలుగు ప్రవాసులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

నైటా అధ్యక్షురాలు వాణి అనుగు, కార్యవర్గసభ్యులు మంచి ఏర్పాట్లు చేయటంలో వేడుకలు చాలా ఉత్సాహంగా జరిగాయి. అభివృద్ధి పథంలో పయనిస్తున్న తెలంగాణ మరింత ఎదగాలని సమావేశంలో మాట్లాడిన పలువురు ఎన్ఆర్ఐలు ఆకాంక్షించారు.

సింగర్స్ సృష్టి చిల్ల, వందేమాతరం తరంగ్ తమ ఆటపాటలతో ఉత్సవాలకు మరింత ఊపును తెచ్చారు. బాలోత్సవ్ లో భాగంగా ప్రవాసుల పిల్లలు తమ స్కిల్స్, టాలెంట్ షోతో ఆకట్టుకోవటంతో పాటు ఆడిపాడి అల్లరి చేశారు. నృత్యాలు, పాటలు, మ్యాజిక్ షో, మిమిక్రీ ఇలా పలు రకాల పోటీలు ఉత్సవాలకు ఆకర్షణగా నిలిచాయి. విజేతలకు నైటా తరపున బహుమతులు అందించారు.

కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, ఎన్నారై పైళ్ల మల్లారెడ్డి, నైటా వైస్ ప్రెసిడెంట్ రవీందర్ కోడెల, సెక్రటరీ హరిచరణ్ బొబ్బిలి, ట్రెజరర్ నరోత్తం రెడ్డి బీసం, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ డాక్టర్ రాజేందర్ రెడ్డి జిన్నా, లక్ష్మణ్ రెడ్డి అనుగు, అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో ఘనంగా వేడుకలు

**హైదరాబాద్: పెన్ పవర్:** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సేవాదల్ చైర్మన్ జితేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అమీర్ అలీఖాన్, మాజీ ఎంపీ లు అంజన్ కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి కుమార్, అజ్మత్, కొత్వాల్, తహర్ బీన్ అహ్మదాని తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమై చర్యలకు ఉపక్రమించింది. తొలిసారిగా, ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ఐదుగురు మూల్యాంకనాధికారులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది. ఈసారి %ూాజ% పరీక్షల ఫలితాలపై అనేక సందేహాలు తలెత్తడంతో విద్యార్థులు భారీగా రివాల్యుయేషన్, రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 66,363 స్క్రిప్టులపై దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 64,251 రీవాల్యుయేషన్, కాగా 2,112 రీకౌంటింగ్ దరఖాస్తులు ఉన్నాయనేది స్వయంగా విద్యాశాఖ విడుదల గణాంకాలు చెబుతున్నాయి. ఈ స్క్రిప్టులలో 11,175 స్క్రిప్టుల్లో మార్కుల లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే సుమారుగా 18% తేడాలు తేలాయి. మిగతా 55,188 స్క్రిప్టుల్లో ఎటువంటి మార్పులు రాలేదు. ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ఉదాహరణ మరింత కలకలం రేపింది. ఓ విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో 90కి పైగా మార్కులు సాధించగా, సోషల్ సబ్జెక్టులో కేవలం 23 మార్కులు రావడంతో ఆమె రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసింది. రీవాల్యుయేషన్ ఫలితాలలో అదే సోషల్ సబ్జెక్టులో ఆమెకు 96 మార్కులు వచ్చాయి. ఆమె మొత్తం మార్కులు 575/600గా నమోదయ్యాయి. ఈ విషయం బయటకు రావడంతో, మిగతా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. దీంతో రీవాల్యుయేషన్ కోసం ముందుకు వచ్చారు.

తేలిన లోపాలు %-% విధాన పరమైన వైఫల్యాలు

**రీవాల్యుయేషన్ ప్రక్రియలో గుర్తించిన లోపాలు:**

టోటలింగ్ లోపాలు: మార్కుల మొత్తాన్ని తప్పుగా లెక్కించడం.

ఓఎంఆర్ లో మార్కుల నమోదు లోపం: స్క్రిప్ట్‌లో ఇచ్చిన మార్కులు ఓఎంఆర్ షీట్‌లో తప్పుగా మార్పిడి.

మార్కులు ఇవ్వకపోవడం: కొన్ని సరైన సమాధానాలకు మార్కులు ఇవ్వకపోవడం లేదా శూన్యంగా ఉండిపోవడం.

ఇన్ని లోపాలు ఉన్నా మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు , చీఫ్ ఎగ్జామినర్లు - వాటిని గుర్తించడంలో విఫలమైంది. ఇది వ్యవస్థపై విశ్వాసాన్ని కుదిపేసింది. విద్యాశాఖ ఈ సందర్భాన్ని శిక్షణగా తీసుకుని, ముందుకు ఈ లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. 2026 నుండి నిర్వహించనున్న %ూాజ% పరీక్షలలో ఓఎంఆర్ డిజైన్ మార్చడం, మూడు స్థాయిల పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, తప్పుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వంటి చర్యలను తీసుకోవాలని నిర్ణయించింది.

# ఏపీలో బంగారం గనులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు. కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడినెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో 'ఏ' కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోత, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.


# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ధి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే. బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్... పది రోజుల్లో విస్తరణ...

**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:** కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే. పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి



**విజయవాడ, జూన్ 2, పెన్ పవర్:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హెూంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హెూంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు. ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

**కర్నూలు, జూన్ 2, పెన్ పవర్:** తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు



రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు. గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

**నిండు కుండలా ప్రాజెక్టులు**

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో%ొా%కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా%ొా% మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో%ొా% కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం%ొా%. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా%ొా%ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో%ొా% నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో%ొా%. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది. మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే . 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో నిల్ ఉండగా ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ సంచలన నిర్ణయం.. వన్డే క్రికెట్‌కు రిటైర్మెంట్!

- ఆస్ట్రేలియాకు రెండు వన్డే ప్రపంచకప్‌లు అందించడంలో మ్యాక్సీ కీలక పాత్ర
- వన్డేల్లో 149 మ్యాచ్‌లలో 3,990 పరుగులు, 77 వికెట్లు పడగొట్టిన ఆల్‌రౌండర్
- శారీరక ఇబ్బందులు, యువతకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం
- వచ్చే ఏడాది భారత్‌లో జరిగే టీ20 ప్రపంచకప్ పై దృష్టిసారించనున్నట్లు వెల్లడి




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటింగ్ ఆల్‌రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్ వన్డే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. వచ్చే ఏడాది భారత్‌లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌ను గెలవడంపై పూర్తిస్థాయిలో దృష్టి సారించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపాడు. ఆస్ట్రేలియా రెండు సార్లు వన్డే ప్రపంచకప్ (2015, 2023) గెలవడంలో మాక్స్‌వెల్ కీలక సభ్యుడిగా ఉన్నాడు. 36 ఏళ్ల మాక్స్‌వెల్ ఆగస్టు 2012లో తన వన్డే అరంగేట్రం చేశాడు. తన కెరీర్‌లో మొత్తం 149 వన్డే మ్యాచ్‌లు ఆడి 126.7 స్ట్రైక్ రేట్‌తో 3,990 పరుగులు సాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, 23 అర్ధసెంచరీలు ఉన్నాయి. అలాగే తన ఆఫ్‌స్పిన్ బౌలింగ్‌తోనూ ఆకట్టుకున్న మాక్స్ వెల్... 5.46 ఎకానమీ రేటుతో 77 వికెట్లు పడగొట్టాడు. మాక్స్‌వెల్ తన రిటైర్మెం ట్‌పై మాట్లాడుతూ... "కెరీర్ ప్రారంభంలో అనుకోకుండా, చాలా త్వరగా నాకు జట్టులో చోటు దక్కింది. ఆస్ట్రేలియా తరఫున కొన్ని మ్యాచ్‌లు ఆడగలిగినందుకే గర్వపడ్డాను. అప్పుడు అదే గొప్ప విషయంగా భావించాను. ఆ తర్వాత ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. జట్టు నుంచి తొలగించ్ బడటం, మళ్లీ వెనక్కి రావడం, కొన్ని ప్రపంచకప్‌లలో ఆడటం, గొప్ప జట్లలో భాగం కావడం జరిగాయి" అని తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్నాడు. 2023 ప్రపంచకప్‌లో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో మాక్స్‌వెల్ ఇన్నింగ్స్ క్రికెట్ అభిమానులకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. తీవ్రమైన కండరాల నొప్పితో బాధపడుతూనే, 91 పరుగులకే 7 వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ఆస్ట్రేలియాను ఆదుకున్నాడు. 128 బంతుల్లో అజేయంగా 201 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. వన్డే క్రికెట్‌లో శారీరక శ్రమ ఎక్కువగా ఉండటం, దానికి తోడు కాలి గాయం కూడా తన ప్రదర్శనపై ప్రభావం చూపుతోందని మాక్స్‌వెల్ వివరించాడు. 2027 ప్రపంచకప్ వరకు తాను ఆడలేనని భావించినట్లు తెలిపాడు. "నా శరీరం స్పందిస్తున్న తీరు చూస్తుంటే జట్టును నిరాశపరుస్తున్నట్లు అనిపించింది. దీనిపై జార్జ్ బెయిలీతో సుదీర్ఘంగా చర్చించాను. భవిష్యత్తు ప్రణాళికలపై ఆయన అభిప్రాయం అడిగాను" అని మాక్స్‌వెల్ 'ఫైనల్ వర్డ్ పాడ్‌కాస్ట్'లో చెప్పారు. ఆయన ఇంకా మాట్లాడుతూ... "2027 ప్రపంచకప్ గురించి మేం మాట్లాడుకున్నాం. 'ఆ టోర్నీ వరకు నేను ఆడగలనని అనుకోవడం లేదు. నా స్థానంలో కొత్త ఆటగాళ్లకు అవకాశం ఇచ్చి, వారిని ఆ స్థానానికి సిద్ధం చేయాల్సిన సమయం ఇది' అని ఆయనతో చెప్పాను. ఆ స్థానంలో కుదురుకోవడానికి వారికి తగినంత సమయం దొరుకుతుందని ఆశిస్తున్నా. నేను ఇంకా ఆడగలనని భావిస్తున్నంత కాలం నా స్థానాన్ని వదులుకోకూడదని ఎప్పుడూ అనుకునేవాడిని. కేవలం కొన్ని సిరీస్‌ల కోసం స్వార్థపూరితంగా జట్టులో కొనసాగాలని అనుకోలేదు" అని పేర్కొన్నాడు. ఆస్ట్రేలియా సెలెక్టర్ల ఛైర్మన్ జార్జ్ బెయిలీ మాట్లాడుతూ... "వన్డే క్రికెట్ చరిత్రలో అత్యంత డైనమిక్ ఆటగాళ్లలో మాక్స్‌వెల్ ఒకడు. రెండు వన్డే ప్రపంచకప్ విజయాల్లో ఆయనది కీలక పాత్ర. ఆయన సహజ ప్రతిభ, నైపుణ్యం అసాధారణమైనవి. ఫీల్డింగ్‌లో ఆయన చురుకుదనం, బౌలింగ్‌లో అద్భుతమైన సామర్థ్యం జట్టుకు బాగా ఉపయోగపడ్డాయి.

# ఓ వైపు కోపం.. మరోవైపు బాధ: ఓటమి తర్వాత తల పట్టుకొని తీవ్ర నిరాశలో నీతా అంబానీ




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 క్వాలిఫయర్ 2లో ముంబై ఇండియన్స్ కు పంజాబ్ కింగ్స్ బిగ్ షాక్ ఇచ్చింది. ఆదివారం (జూన్ 1) జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్ లో పంజాబ్ చేతిలో 5 వికెట్ల తేడాతో ఓడిపోయి టోర్నీ నుంచి నిష్క్రమించింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై మొదట బ్యాటింగ్ చేసి 203 పరుగుల భారీ స్కోర్ చేసింది. లక్ష్యం 204 పరుగులు కావడంతో విజయంపై ముంబై ధీమాగా ఉంది. ఆ జట్టు ఓనర్ నీతా అంబానీ జట్టు గెలుస్తుందని చాలా కాన్ఫిడెంట్ గా కనిపించింది. ఊహించినట్టుగానే పంజాబ్ ఇన్నింగ్స్ నెమ్మదిగా ప్రారంభమైంది. ఛేజింగ్ లో ప్రభ్ సిమ్రాన్ సింగ్ 6 పరుగులకే ఔట్ కావడంతో పంజాబ్ ఆశలు సన్నగిల్లాయి. అయితే జోష్ ఇంగ్లిస్ బుమ్రా ఓవర్లో 20 పరుగులు బాదడంతో స్కోర్ వేగం అమాంతం దూసుకెళ్లింది. ఇంగ్లిష్ ఔటైన తర్వాత వధేరా, అయ్యర్ పంజాబ్ ఇన్నింగ్స్ ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ దశలో హార్దిక్ పాండ్య వేసిన బంతిని వధేరా ఫైన్ లెగ్ లో ఆడాడు. టైమింగ్ కుదరకపోవడంతో బౌండరీ దగ్గర ఉన్న బోల్ట్ దగ్గరకు క్యాచ్ వెళ్ళింది. అయితే బోల్ట్ క్యాచ్ మిస్ చేయడంతో వధేరా బతికిపోయాడు. ఈ దశలో నీతా అంబానీ చూపించిన రియాక్షన్స్ వైరల్ అవుతున్నాయి. 60 ఏళ్ల అంబానీ తల వెనక్కి వంచి, కళ్ళు మూసుకుని, నుదిటిపై చేయి వేసుకుని కనిపించింది. మ్యాచ్ ఓడిపోవడంతో ఆమె షాక్ లో ఉంచి బయటకు రాలేకపోయింది. అంతేకాదు మ్యాచ్ చేజారుతున్న సమయంలో కోపంతో రగిలిపోయింది. ఛేజింగ్ సమయంలో నీతా అంబానీ ఇచ్చిన రియాక్షన్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఖచ్చితంగా గెలుస్తుందన్న మ్యాచ్ లో ఓడిపోవడంతో ఆమె తీవ్ర నిరాశతో కృంగిపోయింది. గుజరాత్ తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ లో గెలిచిన తర్వాత ఆరేళ్ళు చూపిస్తూ ఆరోసారి టైటిల్ కొడుతున్నామని సంకేతాలు ఇచ్చిన ఆమెకు పంజాబ్ కోలుకోలేని దెబ్బ కొట్టింది. ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఆదివారం జరిగిన క్వాలిఫయర్%-%2లో పంజాబ్ 5 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌కు చెక్ పెట్టింది. టాస్ ఓడిన ముంబై 20 ఓవర్లలో 203/6 స్కోరు చేసింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన పంజాబ్ 19 ఓవర్లలో 207/5 స్కోరు చేసి గెలిచింది. పంజాబ్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది. టార్గెట్ ఛేజింగ్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (41 బాల్స్‌లో 5 ఫోర్లు, 8 సిక్సులతో 87 నాటౌట్) దుమ్మురేపడంతో.. ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ రెండోసారి ఫైనల్లోకి దూసుకెళ్లింది.

# నేడు ఐపీఎల్ 2025 మెగా ఫైనల్.. రిజర్వ్ డే కూడా రద్దయితే విజేత ఎవరంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 తుది సమరానికి చేరుకుంది. రెండు నెలలకు పైగా అభిమానులను అలరించిన ఈ మెగా టోర్నీ మంగళవారం (జూన్ 3) తో ఎండ్ కార్డు పడుతుంది. ఈ సీజన్ లో అత్యద్భుతంగా ఆడిన పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ జట్లు టైటిల్ కోసం అమీతుమీ తేల్చుకోనున్నారు. ఎవరు గెలిచినా వారికి ఇదే తొలి ఐపీఎల్ టైటిల్. దీంతో ఈ సారి రెండు జట్లు ఎలాగైనా ఐపీఎల్ టైటిల్ కొట్టాలని గట్టి పట్టుదలతో ఉన్నాయి. క్వాలిఫయర్ 1 లో పంజాబ్ ను చిత్తు చేసి ఆర్సీబీ ఫైనల్ చేరుకుంది. ఆదివారం (జూన్ 1) జరిగిన క్వాలిఫయర్ 2 మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై ఘన విజయం సాధించి పంజాబ్ కింగ్స్ ఫైనల్లో అడుగుపెట్టింది.

**ఫైనల్ మ్యాచ్ కు రిజర్వ్ డే:**

ఐపీఎల్ 2025 ఫైనల్ కు రిజర్వ్ డే ఉంది. వర్షం కారణంగా జూన్ 3 న మ్యాచ్ జరగడం సాధ్యం కాకపోతే బుధవారం (జూన్ 4) మ్యాచ్ ను నిర్వహిస్తారు. రిజర్వ్ డే (జూన్ 4) కూడా వర్షం కారణంగా రద్దయితే పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ జట్టును విజేతగా ప్రకటిస్తారు. ఈ సీజన్ లో పంజాబ్ 19 పాయింట్లతో టేబుల్ టాపర్ గా ఉంది. మరోవైపు 19 పాయింట్లతో ఆర్సీబీ రెండో స్థానంలో నిలిచింది. నెట్ రన్ రేట్ పంజాబ్ కు మెరుగ్గా ఉండడంతో పంజాబ్ కు అగ్రస్థానం దక్కింది. జూన్ 4 న మ్యాచ్ జరిపేందుకు 12 గంటల వరకు ఎదురు చూస్తారు. వర్షం తగ్గితే 5 ఓవర్ల చొప్పున మ్యాచ్ నిర్వహిస్తారు. 1:00 గంటలకు వర్షం తగ్గితే విజేత కోసం సూపర్ ఓవర్ నిర్వహిస్తారు.

**ఫైనల్ కు వర్షం ముప్పు లేదు**

ఐపీఎల్ 2025 ఫైనల్ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు ఆదివారం (జూన్ 1) అహ్మదాబాద్ లో అడుగుపెట్టింది. మూడు గంటల పాటు ప్రాక్టీస్ చేసినట్టు సమాచారం. ఇక పంజాబ్ ప్రస్తుతం అహ్మదాబాద్ లోనే ఉంది. క్వాలిఫయర్ 2 కు వర్షం పడడంతో ఫైనల్ కు వర్షం పడే ఛాన్స్ ఉందని ఫ్యాన్స్ ఆందోళనకు గురవుతున్నారు. అయితే వాతావరణ సమాచార ప్రకారం ఫైనల్ జరిగే రోజు మ్యాచ్ కు ఎలాంటి వర్షం ముప్పు లేనట్టు తెలుస్తుంది.

# రెండు భారీ టార్గెట్స్ తో శర్వానంద్..!

యువ హీరో శర్వానంద్ మనమే తర్వాత కాస్త గ్యాప్ ఇచ్చి ఈసారి ఒకేసారి రెండు భారీ సినిమాలతో రాబోతున్నాడు. అందులో ఒకటి మళ్లీ తన మార్క్ ఎంటర్టైనర్ ప్రాజెక్ట్ తో వస్తుండగా మరొకటి మాస్ ఎంటర్టైనర్ తో వస్తున్నాడు శర్వానంద్. శర్వానంద్ హీరోగా శ్రీవిషు?తో సామజవరగమన తో హిట్ అందుకున్న డైరెక్టర్ రామ్ అబ్బరాజు డైరెక్షన్ లో వస్తున్న సినిమా నారి నారి నడుమ మురారి. ఈ సినిమాలో శర్వానంద్ సరసన సంయుక్త మీనన్, సాక్షి వైద్యలు హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన ఫస్ట్ సాంగ్ ఆడియన్స్ ని అలరించింది. ఇక దీనితో పాటు శర్వానంద్ సంపత్ నంది కాంబినేషన్ లో భోగి అనే సినిమా వస్తుంది. ఈ సినిమా మాస్ యాక్షన్ మూవీగా రాబోతుంది. సంపత్ నంది ఆఫ్టర్ లాంగ్ గ్యాప్ చేస్తున్న ప్రాజెక్ట్ కాబట్టి సినిమా సంథింగ్ స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. ఈమధ్యనే రిలీజైన భోగి ఫస్ట్ గ్లింప్స్ తోనే అదుర్స్ అనిపించారు. శర్వానంద్ ఈ రెండు సినిమాల మీద పూర్తిగా ఫోకస్ పెట్టాడని తెలుస్తుంది. యువ హీరోలంతా కూడా హిట్లు సూపర్ హిట్లతో 100 కోట్లు కూడా కొట్టేస్తున్న ఈ టైం లో సినిమాలు సక్సెస్ చేసుకోలేక వెనకపడ్డాడు శర్వానంద్. అందుకే రాబోతున్న సినిమాల విషయంలో మరింత జాగ్రత్త వహిస్తున్నాడని తెలుస్తుంది. రామ్ అబ్బరాజు ఆల్రెడీ హిట్ కొట్టి ఆడియన్స్ పల్స్ పట్టేశాడు కాబట్టి అతనితో చేస్తున్న నారి నారి నడుమ మురారి సినిమా ఆడియన్స్ కి మంచి ఎంటర్టైన్మెంట్ అందించేలా ఉంటుందని చెప్పొచ్చు. మరోపక్క సంపత్ నంది సినిమా కూడా పవర్ ఫుల్ టైటిల్ మంచి నేపథ్యంతో రాబోతుందని తెలుస్తుంది. సో ఈ రెండు సినిమాలతో శర్వానంద్ మంచి కంబ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. నారి నారి నడుమ మురారి ఫ్యామిలీస్ మెచ్చేలా ఉంటుందని తెలుస్తుండగా సంపత్ నంది తో చేస్తున్న భోగి మాత్రం మాస్ మసాలా బొమ్మగా వస్తుంది. మరి శర్వానంద్ లోని మాస్ ని సంపత్ నంది ఎలా వాడుకున్నాడు అన్నది సినిమా వస్తేనే చెప్పగలం. ఈ రెండిటితో పాటు శర్వానంద్ ఒక రైడర్ బ్యాక్ డ్రాప్ మూవీ కూడా చేస్తున్నాడని తెలిసిందే. లూజర్ ఫేమ్ అభిలాష్ ఈ మూవీని డైరెక్ట్ చేస్తున్నారు. యువి క్రియేషన్స్ బ్యానర్ లో వంశీ, ప్రమోద్ ఈ మూవీని నిర్మించనున్నారు.



**హీర్ అచ్రా: చిక్ స్టైల్‌తో అప్రయత్నంగా ప్రకాశిస్తుంది**





**కొచ్చి ఐలాండ్ లైఫ్‌కి మాళవిక మోహనన్ హృదయపూర్వక నివాళి**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com